Regd No. N. 43 / M. 3813

గోలకొండ కవులసంచిక
చందాదారులకు ౧ రూపాయి

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురువారములందు వెలువడు జాతీయపత్రిక

హైద్రాబాద నిజాంరాష్ట్ర పరిపాలనము

సంపుటము ౧౨.

హైద్రాబాదు - దక్కన్ ౧౧యిస్ఫందార్ ౧౩౪౭ ఫ.
శా.శ.౧౮౫౯ ఈశ్వరనామ సంవత్సర పుష్య శు॥ ౧౨ గురువారము

సంచిక ౭౦

## నిమిషానికి రూ. ౭౮౦౦౦ ల చొప్పున ఖర్చు

వివిధ దేశముల ఆయుధనిర్మాణపు పోటీచే ప్రపంచముపై భారము
జాతిసమితి ప్రచురించిన లెక్కల వివరణ.

ఇప్పుడు, ప్రాతింబగళ్లు, నిముసమునకు రూ. ౭౮౦౦౦ ల చొప్పున తుపాకులపైనను, బాంబులపైనను, యుద్ధవిమానములపైనను, ఇతర యుద్ధసాధనములపైనను ఖర్చు చేయబడుచున్నది.

ఖర్చు నానాటికి అంతకంతకు హెచ్చుచున్నది గాని తగ్గుచుండుటలేదు. గతసంవత్సరము ఇదే కాలములో ప్రపంచము నిముసమునకు రూ. [illegible] ల చొప్పున ఖర్చు చేయుచుండెను.

౧౯౧౩ లో, పూర్వము ఆయుధనిర్మాణపు పోటీ హెచ్చుగా నున్నప్పుడు, నిముసమునకు రూ. ౨౩౦౦ లు మాత్రమే ఖర్చుచేయబడియుండెను.

ఈ అంకెలు ఇప్పుడే జాతిసమితిచే ప్రకటితమైన "ఆర్మమెంట్సు ఇయర్ బుక్"లో ప్రకటించబడియున్నవి.

దీనికి ముఖ్యకారణమంతయు హిట్లరు. [illegible] హిట్లరే గ్రహించుచున్నాడు. ఎట్లన, ఆయుధములపై ఎంత ఖర్చుచేయుచున్నదియు తెలుపని దేశము జర్మని [illegible] జర్మని సంగతి చెప్పకలేనిచోట ఆ పుస్తకమందు కొన్ని చుక్కలు మాత్రమే [illegible].

కాని జర్మని ఆయుధముల లెక్కల బిల్లును [illegible] అంచనాలు వేయబడినవి. ఆ అంచనాల ప్రకారము ౧౫౦౦౦ రూపాయలు సంవత్సరము [illegible] ఖర్చగుచున్నట్లు కనబడినది. ఇది జర్మని నాజీల అధికారమునకు వచ్చుటకు పూర్వము ఖర్చుపెట్టుచున్నదానికంటె ఇరువది రెట్లు గలదు.

మొత్తము ప్రపంచమందు ఆయుధములపై చేయబడిన ఖర్చులో సగము [illegible].

ఇక ఇతరదేశములు కూడ మహోద్రేకముతో పోటీచేయుచున్నవనిన, ఆశ్చర్యమేమి?

ఈ ఆయుధముల ౧౯౩౬ లో ౭,౬౦౦ లక్షల రూపాయలను హిట్లరు అధికారమునకు వచ్చినప్పటినుండి ఖర్చుపెట్టిన సోవియెట్ యూనియను ఇప్పుడు [illegible] లక్షల రూపాయలు — అనగా పదమూడింతలు ఎక్కువ ఖర్చు చేయుచున్నది.

తనసంగతి తాను చూచుకొనుచు ఇతరవిషయములలో జోక్యము కలిగించుకొనని అమెరికా సంయుక్త రాష్ట్రములకు ఈ ఒత్తిడి తగిలి, అది తన ఆయుధములను ప్రతిరోజు [illegible] పెంచుకొనుచున్నది. కాని, అకాల్తీనము బ్రిటను, ఫ్రాన్సు, సంయుక్తరాష్ట్రము జర్మని, ఇటలీ, జపాను, సోవియటు యూనియను అను ఏడు పెద్దదేశములవలనే యున్నది. అవి ఇప్పుడు సంవత్సరము ౧ కి రూ. [illegible] లక్షలు ఖర్చుచేయుచున్నవి. తక్కిన ౫౩ దేశములును [illegible] లక్షల రూపాయలను మాత్రమే ఖర్చు చేయుచున్నవి.

## చీనా జపానువారి భయంకర ప్రయత్నములు

హాంకాంగు జన ౧౦

చీనాజపాను సైనికులు క్రొత్తక్రొత్త ఆయుధసామగ్రితో భయంకరమగు సమరము సలుపుటకు తీవ్రముగా ప్రయత్నించుచున్నారు. ఇది సమాచు రైల్వే జంక్షన్ ఆక్రమించుటకై సన్నాహము అనవచ్చును. తేనింగు పరిసరప్రాంతములందు యుద్ధము తీవ్రముగా జరుగుచున్నట్లు, పాటించు గార్జియా సైనికుల సహాయమున మరింతఘోరరూపము దాల్చితిరని చీనావార్తలు తెలుపుచున్నవి. సమాచునకు పశ్చిమమున [illegible] రైల్వే లైను ధ్వంసమొనర్చుటకు జపాను సైనికులు [illegible] రైల్వే లైనుకు పశ్చిమమున జరుగుచున్నారు. ఉత్తరమునుండి జపానుదాడి కడ్డగించుటకు చీనా [illegible] సైన్యము సమకూర్చుచున్నది.

## "అభివృద్ధిగాంచుటకు విభేదము లంతమొందించుకొనవలయును"

### మదరాసులో వైస్రాయిగారికి ఘనమగు స్వాగతము

### కాంగ్రెసువారు స్వాగతమునందు చేరకుండుట

మదరాసు జన ౧౧

నిన్న ఉదయము కలకత్తానుండి "అరవింద" ఓడద్వారా హిజ్ ఎక్సెలెన్సీ లార్డు లిన్లిత్‌గో ప్రభువుగారు సతీసమేతముగా, పర్సనల్ స్టాఫ్‌తో రేవుచేరిరి, రేవునందు వీరికి ఘనమగు స్వాగతమొసగబడెను. రేవు అంతయు శృంగారింపబడియుండెను. రేవులోని పశ్చిమద్వారము వద్ద ప్రత్యేకముగా వేయబడిన షామియానాలో వైస్రాయి దంపతులు స్వాగతమొనర్చుటకు [illegible]. [illegible]

వైస్రాయిగారి అనువర్త పందిర్లు [illegible]

[illegible]

## జపాను వస్తువుల బహిష్కరణమునకు జవాహరు హితవు

చీనావారితో సానుభూతి కనపరచుట భారతీయుల ధర్మము

అలహాబాదు జన ౧౦

[illegible]

## పహాడుగంజు సంరక్షణకు సిక్కుల సత్య సంకల్పము

లాహోరు జన ౧౧

[illegible]

## కీ. శే. నెహ్రూ పండితుని తల్లి

అలహాబాదు జన ౧౦

పండిత జవాహర్లాలుగారితల్లి ఈరోజు ఉదయము ఆనందభవనమందు స్వర్గస్థురాలయ్యెను. ఆమెను పూర్వరాత్రి [illegible] గంటలవేళ పక్షవాతము తగిలి [illegible] గంటలకు మరణించెను.

హిందూదేశములో జాతీయస్వాతంత్ర్య సంపాదనకై పడరానికష్టముల భరించిన భారతనారీమణులలో పండిత మోతీలాలు నెహ్రూగారి ధర్మపత్ని యగు స్వరూపరాణిగారు అగ్రగణ్యురాలనవచ్చును.

[illegible]

### జవాహరు మాతృప్రేమ

[illegible]

## ౧౩ గష్తీనుల్లంఘించు సభ ఆగిపోవుట

హైదరాబాదు జనవరి ౧౦

[illegible]

## ఫెడరేషనుకు సంస్థానాధిపతుల అంగీకారము

### కొన్ని మార్పులతో ఫెడరేషన్ ప్రవేశపెట్టబడును

### సంస్థాన ప్రతినిధులు ప్రజలవలన యెన్నుకోబడుదురు

కరాచి జన ౧౨

"సంస్థానములు ఫెడరేషనునందు చేరుటకు సంసిద్ధములుగా గలవు. సంస్థానములకు సంబంధించిన రాజకీయ, ఆర్థిక సమస్యలు సంతృప్తికరములుగా పరిష్కరింపబడుననివిశ్వాసము [illegible]

[illegible]

## లోథియన్ ప్రభువు ఆగమనము

హైదరాబాదు జన ౧౨

[illegible]

## ౧౫౦౦ల వేతనముపై విశ్వవిద్యాలయ పట్టభద్రులు

[illegible]

## చక్రవర్తిగారు — హిందూదేశ పర్యటనము

౧౯౩౯ నందు రావచ్చును?

("గోలకొండ" ప్రత్యేకము)

[illegible] హిందూదేశ పర్యటనము [illegible] తెలియుచున్నది. [illegible]

## బోసుగారికి లండనులో స్వాగతము

రాబోవు వారమున స్వదేశమునకే తెంతురు

లండన్ జనవరి ౧౨

శ్రీ సుభాషు చంద్రబోసు గారు నేడు లండనులో విక్టోరియా స్టేషను నందు దిగినప్పుడు వందలకొలది భారతీయులు — వీరిలో [illegible] సంస్థలకు చెందిన ప్రతినిధులును భారతవిద్యార్థి సంఘ ప్రతినిధులును [illegible] స్వాగతము నొసగిరి. [illegible]

## నంజప్పగారి నిరశనము

(గోలకొండ విశేషం)

బెంగుళూరు జన ౧౦

[illegible]

# మిడ్నపూరు అడవిలోని మానుష వ్యాఘ్రాలు

## కన్నతల్లికంటె ఎక్కువగా కమలాను సాకిన సింగుసతి మాతృప్రేమ

### కమలా జీవితంలో కంట తడిపెట్టింది రెండుసార్లే

(బిషప్. హెచ్. పేకెన్‌హాం వాల్షు.)

కేవలం పశు ప్రకృతిలోను చి, మానవస్వభావానికి మారటం ఒక్కమాసంలో గాని వారములోగాని జరగటంఅసంభవం క్రమక్రమంగా కొన్నిరోజుల్లోగాని అప్రకృతిమారి ఈ ప్రకృతికి రాలేదు ఆ విషయం "కమల" యొక్క క్రమపరిణామాదంతోచేత నిర్ధారణ చేయబడింది శ్రీమతి సింగుసతికన్న తల్లి కంటె అధికంగా కమలానుసాకుతూ అ"తోడేలు బిడ్డకు" మానవాభ్యాసాలను కలుపుతూ ఎంతో పాటుపడ్డాది. ఒక్కొక్క విషయంలో కమలా ఏవిధంగా అభివృద్ధి కొందిందో ఈ వ్యాసంలో చెప్పబడింది

* * * *

ఆహారం

తోడేళ్లమంచంలో వుండినంతవరకు పచ్చిమాంసం తప్ప కమలకు మరొక ఆహారమేలేదు. అందుచేత కమలకు పచ్చిమాంసం అంటే మహాప్రీతి. మినుము శరణాలయానికి వచ్చిం తరువాత కమల, అమలకు పచ్చిమాంసం అధించేదికాదు శరణాలయంలో వాళ్లిద్దరు ఎన్నడు పిట్టనుకాని, ఏ జంతువునుగాని చంపలేదు, చంపటానికి ప్రయత్నించనూలేదు. తోడేళ్లతో నివసించినంతవరకు తోడేళ్లే ఆహారంతీసుకువచ్చి ఈ పిల్ల బిడ్డలచేత తినిపించుతూ వుండేవి అని మనం వూహించవచ్చు. ఐతే వొక్క అభ్యాసంమాత్రం పిల్లల కుండేది ఏదైన చచ్చినజంతువు కనుకేట బడిందంటే ఈపిల్ల బిడ్డలు అమాంతం దానిమీద పడి, పీక్కుని తింటానికి ప్రయత్నించే వాళ్లు

౧౯౨౨ సెప్టెంబరుమాసం ఒకనాడు పాలంలో కమలా కొక చచ్చిన జంతువు కనుపించింది. వెంటనే ఆ కళేబరాన్ని సమీపించి, దాన్ని పీక్కుతింటున్న రాబందులను, కాకులు గద్దలను అవతలికి తోలి, అజంతువును ముందుమానవకనూ లాగుతూ, ఘాతుకమృగంలాగు దానిమాంసం తినసాగింది. గద్దలు, కాకులు సమీపిస్తే వికారమైన ధ్వనిచేసి వాటిని అన్నిటినీ దూరంగా తరిమింది మాంసంతినేటప్పుడంతా కమల ఘాతుకమృగంలాగానే భయంకరంగా ప్రవర్తించేది ౧౯౨౨ డిసెంబరువరకు కూడా కమలకు పచ్చిమాంసంమీద మమత పోలేదు ఎందుచేతంటె, డిసెంబరు మాసంలో వొకనాడు దొంగతనంగా వంటయింటిలోకి వెళ్లి అక్కడ పెట్టిన పచ్చిమాంసం అరగించడానికి సిద్ధపడింది ౧౯౨౩ సెప్టెంబరు మాసం వాటి! కమలకు పచ్చి మాంసంమీద యిష్టం తప్పిపోయింది ఒకనాడు కమల భోంచేసే గదిలో కొంత పచ్చిమాంసం ఒల్లదాచపెట్టి వుంచారు పరీక్షకోసం. అరోజంతా ఆ మాంసం అలాగేవుంది కమల దాన్నిముట్టుకోలేదు. వాసనైనా చూసిలేదు ఒకసారా పచ్చిమాంసంమీదపోలాపోయి అయినా వుండాలి, లేదా తనకు పచ్చిమాంసం యిష్టంలేని విశ్వాసంతో దాన్ని ముట్టుకోకుండా నైనావుండాలి.

కమల, అమల బిడ్డలకి వుప్పుఅంటే యిష్టం వుండేదికాదు.ఉప్పువేసిన తినేవాండ్లుకారు, కాని ౧౯౨౪ సెప్టెంబరులో పిల్లలంతా తమఆహారంలో వుప్పుకలుపుకొని తినటం కమల కనిపెట్టింది తానుకూడా వుప్పుకలుపుకొని తినవలెననే అభిలాష కన్పరించింది సింగుసతి కమల పళ్లెంలో చిటికెడు వుప్పురాల్చినట్టుగా నటించింది. కమల ఆహారం రుచిచూచి అపంతృప్తిని వెల్లడించింది తరువాత సింగుసతి నావంగానే కమల పళ్ళెంలో వుప్పు వడ్డించింది కమల అవుప్పు తన అన్నంలో కలుపుకొని తిని సంతోషం ప్రకటించింది. అదిమొదలు ప్రతినిత్యం వుప్పువేసుకుండా అన్నం తినేదికాదు.

కమలకు మొదటినుంచీ చక్కెరంటే చాల యిష్టం ౧౯౨౧ ఏప్రిలు మాసంలో తనకిచ్చే పాలు, బార్లీ నీటిల్లో చక్కెర కలిపితేనేగాని వాటిని పుచ్చుకునేదికాదు. వేయించిన కోడిగుడ్లంటే కమల ప్రాణానిడిచేది. ప్రతి వుదయమూ ఒక్కగుడ్డు అయినా యివ్వందే వూరకునేదికాదు అన్నం చేతులతో తీసుకొని తినటానికి, పాలు గిన్నెతో తాగటానికి కమలకు మొట్టమొదట తెలియక పోయినప్పటికీ, త్వరలోనే నేర్చుకున్నది.

* * *

ప్రవర్తన.

కమలకు మనుష్యుల కంటె జంతుజాలంమీద సహానుభూతి అధికం. కుక్కలమీద మక్కువ మరీ ఎక్కువ కుక్కలుకనిపిస్తే చాలు వాటితోబడి వెళ్ళేది. వాటితోబాటే తింటుండేది ఆహారం తినేటప్పుడు ఈకుక్కలు చాల పౌరుషంగాను, కోపంగాను వుండేవి కాని కమలనుమాత్రం అతిచనువుగా తన పళ్ళెంలోనే తిననిచ్చేవి. ౧౯౨౭ జూలైమాసంలో,కమలకు పిల్లలతో చెలిమి ఎక్కువైన తరువాత, వొకటి రెండుసార్లు ఆహారం తినేటప్పుడు కుక్కలు కమలను దగ్గరకు రానివ్వకుండా మొరిగినవి. కమల భయపడ్డది అప్పటినుచి కుక్కల దగ్గరికి పోవటమే మానేసింది తర్వాత కొద్ది రోజులకే ఒకపిల్ల కొన్ని కుక్కపిల్లలను తీసుకవచ్చి కమల వొడిలో పడిచిపెట్టింది కమల కోపంతో ఆ కుక్కపిల్లలను కిందికి నెట్టివేసింది.

ఒకరూరి పిల్లి పావురాయిని నోటితో అంకించుకొని పరుగెత్తింది పిల్లలంతా దాని వెంటపడ్డారు. అపిల్లి ఆ మూలకు ఈమూలకు వెళ్లి దాక్కోటానికి పోగించింది కమల ఆ పిల్లిని విడిచిపెట్టలేదు. చివరకు ఎలాగైనా అపిల్లిని చిక్కించుకొని, పావురాయిని దాని నోటిలోనించి విడిపించి దాన్ని తీసుకొచ్చి వరండాలో పడవేసింది. ౧౯౨౮ జనవరిలో జరిగిన విషయమిది ఒంకరొ అవరణలో వొకకోడి వుండేది, అదిచాలా పోగరుబోతు అవటంచేత, దాన్ని రోజంతా బోనులో వుంచేవారు. కమలమాత్రం తరుచు ఆ బోనులోకి ప్రవేశించేది. ఆకోడివుండా కమల దగ్గరకు వచ్చేది. కమల దాన్ని చేతో నిమిరేది. అవుండా చచ్చిపోయే వరకు కమలతో అవిధంగా స్నేహం చేసివున్నది

1924 జనవరి సింగుసతిగారు కలకత్తా వెళ్లి వారంరోజులవరకు తిరిగిరాలేదు ఆవారంతా కమలా విచారంగా, దిగులుపడినట్టువుండిపోయింది ఎవరేది చెప్పినా చేసేదికాదు. కమలాచేతఅన్నం తినిపించటానికి తాతలుదిగవచ్చేవారు సింగుసతిగారు కలకత్తానించి తిరిగి వచ్చారు. ఆమెకంట బట్టమే అలస్యంగా కమలా కాళ్లు చేతులతో పరగెత్తుకుంటూ వెళ్లి, సింగుసతిగారి మట్టూతిరుగుతూ, ఆమెకాళ్లకు తనదేహం తాకించసాగింది. కమలా బుజంతట్టి, ముద్దులాడింది కమలాసింగుసతిగారినివిడిచిపెట్టలేదు ఆ విచారము, దిగులు, అన్నీ మాయమైనవి. అప్పటినుంచే కమలాకు పిల్లలంటే అరదాపుట్టింది చిన్నపిల్లలతో ఆటలాడుకోటానికి నంచి ఎక్కడికైన వెళ్ళేది వాండ్లపేర్లు కూడా క్రమంగా తెలుసుకోసాగి ది. ఆపేర్లు కాను నోటితోమాత్రం చెప్పకలిగేదికాదు ఏదైన వస్తువు చూపించి ఇది ఫలాని వస్తువేనా అని ప్రశ్నిస్తే 'అవును' అనటానికి తల ఆడించేది "కాదు" అనటానికి తల అడ్డంగా తిప్పేది

1926 అక్టోబరులో నోనాడొక చిన్న శిశువు గేటువద్ద కిందపడింది మోకాలుచెక్కుకొట్టుకపోవటంచేత నెత్తురు కారవచ్చింది ఇది కమలా చూచి ది తటాలున వెళ్లి సింగుసతిగారిని మెల్లిదిగా తట్టుతూ, లాగుకొనివచ్చి ఆ శిశువు పడివున్న చోటికి ఆమెను తోడ్కొనివచ్చింది సింగుసతి ఆశిశువును లేవదీసి గాయానికి కట్టు కట్టినప్పుడు కమలా తన ఆనందాన్ని వెల్లడించింది. చివరకు, కమలాఅంటే శరణాలయంలో అందరకూ అభిమానం ఏర్పడింది చిన్నపిల్లలంతా కమలాను ప్రేమించేవాళ్లు కమలాకు ఏ ప్రత్యేకత్యం కలిగినా వాళ్లు సహాయం చేయటానికి సిద్ధపడేవాళ్లు

* * *

అలవాట్లు:

స్నానం చేయటం అంటే కమలాకు ఇష్టం వుండేది, కాదని ఇదివరలో చెప్పేవున్నాము. క్రమంగా, స్నానంఅంటే ఆ అయిష్టత తగ్గింది 1926 సంవత్సరం గ్రీష్మఋతువు ప్రవేశించేటప్పటికి కమలాకు నీళ్లంటే సరదా కలిగింది రెండుచేతులతో నీళ్లు తీసుకొని నేలమీదంతా చల్లేది వంటిమీద చల్లుకునేది, నీళ్లతో ఈవిధంగా చెరలాట లాడుకోసాగింది

అసంవత్సరమే సెప్టెంబరు మాసంతో కమలాకు వెన్నీళ్లపైన కూడా అభిలాషజనించింది, సోప్రు రుద్దితే అసహ్యించుకునేదికాదు, అంతేకాదు,సోపురుద్దినప్పుడు తనవంటిమీద అనరుగు చూచి సంతోషించేది, ఆ నురుగుచేత్తో తీసుకొనికి నేదికూడా సోపురినటంనివారించటానికి గాను. సింగుసతి గారు నీటిలో కొన్నినాను కలుపుతూండేవారు కమలా స్నానానికి ముందు నీటిలో తనచేయిపెట్టి వేడిగా వున్నవో లేవో పరీక్షించటంకూడా నేర్చుకుంది పోసుకోటానికి తగినంతవేడిగా లేకపోతే వేరే వేన్నీళ్లు తెచ్చి కలిపేవంతవరకు దూరంగా వెళ్లి నిలుచుండేది

కొత్తగా శరణాలయానికి వచ్చినప్పుడు రాత్రి పదిమొదలు పన్నెండువరకు రెండుగంటలు మాత్రమే నిద్రపొయ్యేది పగటిపూటలు మధ్యాహ్నం ఏకొంచెంసేపో ఒకమూలను వొదిగి కళ్లుమూసేది ప్రస్తుతం ఆ అలవాటు తప్పిపోయి తక్కిన పిల్లలందరిలో బాటే రాత్రులు సహజంగా నిద్రపోసాగింది,

౧౯౨౬ జనవరిమాసం మొదలుకొని కమలాకు వర్షాకాలంలో చలివేస్తేది ఎండాకాలంలో వేడిగావుండేది అంతకపూర్వం కమలాకు ఈ ఋతువుల మార్పుతో పేదికాదు చలిగాలి వీచినప్పుడు రాత్రులందు కప్పుకుంటే కమలా సంతోషించేది, ఎర్రగుడ్డలంటే ఎందుకోగాని కమలాకు చాలాయిష్టం తెల్లగుడ్డలు అసహ్యించుకునేది గుడ్డలన్నీ వుతికితెచ్చి ఒక కుప్పగా పెట్టితే కమలా వాటిలో తన గుడ్డలేవో అవ వాలుపట్టి దీసుకోగలిగేది

* * *

దుస్తులు

ఎండకాలమైనా, చలికాలమైనా, బయట ఎక్కడికైనా వెళ్లినప్పుడు దుస్తులు ధరించి వెళ్లటానికి కమలా యిష్టం కన్పరుస్తూ వచ్చింది. ఇంట్లో వున్నంతసేపు మాత్రం లేదు కొళ్లయి గుడ్డ తప్పితే మరేగుడ్డగాని వంటిమీద వుండవచ్చేదికాదు బయటవెళ్లితే తానుగూడ తక్కినపిల్లలతోబాటు డ్రెసు చేసుకోవలసిందే

౧౯౨౭ డిసెంబరు మాసం నొకనాడు యిల్లువిడిచి బయట వెళ్లేటప్పుడు కమలాకు మామూలుదుస్తులు కాకుండా వేరేదుస్తులు యివ్వటం సంభవించింది అరోజున కమలా బయటపోవటానికి మారాముచేసింది ఎందుచేత పిల్లలందరితోబాటు బయట వెళ్లటం లేదో సింగుసతిగా రూహించలేకపోయ్యారు కమలా ఫాక్ అని ఉచ్చరించింది "ఫ్రాక్" అనే మాటకు వచ్చిన అవస్థ అది. తన పక్కమీదనుంచి కిందికిదూకి తనఎర్రని పైజామాను, ఫ్రాకును తెంటిని లాగుకొనివెళ్లి సింగుసతిగారిచేత వాటిని వేయించుకుంది,సం... తో ఆగుడ్డతీసుకొని, పిల్లలందరితోకూడా గంతులు వేస్తూ బయటికివెళ్లి ది ౧౯౨౮ మార్చికాలంలో వొకనాడు కమలా తనలాగుముడి తానేవేసుకోటానికి ప్రయత్నంచేసింది కాని, తనకా ముడివేసుకోటం చేతకాలేదు ఇతర పిల్లలు సహాయం చేయవస్తే అందుకు వొప్పుకోలేదు. వారు తన లాగెక్కడ తీసుకుపోతారో అనే భయం తప్పితే వేరేమీలేదు అందుచేత ఏమీతోచక ఏడవటానికి ప్రారంభించింది సింగుసతిగారు నెమ్మదిగా గదిలోకి మెల్లగావచ్చి, ఆమెగారిక్కనే నిలుచుంది సింగుసతిగా రేదో ... విని, పక్కకు తిరిగిచూచి దిగదాకమలా కిందక్కడ నీవుకారుస్తూవుంది మరొకపిల్ల సింగుసతిగారి దగ్గరకువచ్చి, ఆమెతో జరిగిన ..... సరంగా చెప్పింది సింగుస... ఆపిల్ల కమలాలాగు తీసుకపోదని కమలాకు నచ్చచెప్పి, ఆ పిల్లచేతనే కమలా లాగుకు ముడి వేయించింది కమలా ఎక్కడలేని సంతోషంతో సింగుసతిగారి గది వదిలిపెట్టి వెళ్లింది

కమలా, అనుంగా ఎదపరకొన్నాడు కంట తడిపెట్టి ఎరగదు అమలా చనిపోయినప్పుడు మాత్రమే వొక్కతూరి కమలా కంటివెంట నీరు కార్చింది, ఇప్పుడు తక్కిన పిల్లలతో బాటే కమలాకుకూడా వెనుమగా కంట్లవెంట నీరుకారసాగింది. (అంధ్ర పత్రిక)

# ఆంధ్ర సంస్కృతి

## — వైతాళిక సమితి

అప్పయ్య దీక్షితులంతటి ప్రాచీన పండిత ప్రకాండులే యిట్లు సెలవిచ్చిరి

"ఆంధ్రత్వము, ఆంధ్రభాష, ఈ రెండును, (నాల్పస్య తపసఃఫలం) పూర్వ జన్మములో గొప్ప తపస్సు చేసియుండినవారికే అబ్బునట్టిది"

అప్పయ్య దీక్షితులవారికి పూర్వమును తర్వాతను కేవలము పండితులేకాక, కేవలము రాజులేకాక, రాజాధిరాజులును, స్వదేశ విదేశ మహాజనులును, ఆంధ్రులభాషను వాగ్విలాసను, కళాపరిణతిని, అనేక విధములుగా స్తుతించియుండిరి. కాని విజయనగర సామ్రాజ్యపతనానంతరము ఆంధ్రులభాష, వారి సంస్కృతి, క్రమక్రమముగా క్షీణించుచువచ్చెను. ఆంధ్రులు భిన్నభిన్న రాజ్యములందు నిలిచిపోవుట తటస్థించెను. ఇప్పు డాంధ్రులు ముఖ్యముగా నాలుగుప్రాంతములలో నివసించుచున్నారు. మైసూరులో నాలుగులక్షలును, తమిళనాడులో రమారమి ౩౦ లక్షలును, నిజాంరాష్ట్రములో ఇంచుమించు ౩౦ లక్షలును మిగతవారు (బ్రిటిష్) ఆంధ్రరాష్ట్రములోను నిలిచిపోయిరి. ఇందు మైసూరాంధ్రులు కన్నడమునకును అరవదేశములోనివారు తమిళమునకును, నిజాములోనివారు ఉర్దూనకును, దాసులై, భాషాపతితులై, ఆంధ్రత్వమూషితులై క్రమక్రమముగా మారుచునువచ్చినారు. ఈకారణము చేతనే పోదరాంధ్రులు ఆంధ్రసాహిత్యమును, లలితకళలను అపారముగా వృద్ధిపొందించుచున్నను జనసామాన్యముయొక్క అభివృద్ధికి సమాజోన్నతికై కృషిచేయుచున్నను, మైసూరాంధ్రులు, తమిళాంధ్రులు, "నిజామాంధ్రులు" ఏమియు తోడ్పడజాలనివారై నిస్తేజులై మారబడియున్నారు.

నిజామాంధ్రుల యధ్యస్థితి పై పరిస్థితుల దృక్పథమందుంచుకొని ఇచ్చటి విజ్ఞానసంపన్నులును, విద్యాధికులును ప్రజాసేవకులును, నవ నవోదయాంధ్రుని నిజాంరాష్ట్ర ఆంధ్రమహాసభకు బలమును గౌరవమును చేకూర్చు తలంపుతో "అభివృద్ధిపక్షము" progressive party అనుదానిని స్థాపించినారు

ఈ పక్షోద్దేశములలో నొకటి:—

"ఆంధ్రసంస్కృతి, ఆంధ్రభాష, మరియు ఆంధ్రవ్యక్తిత్వమును సంరక్షించి ఆంధ్రులయందు ఐక్యతను సమకూర్చుట"

అనునది గమనింపదగినది. ఆంధ్రసంస్కృతి అనునదేమిటి? ఆంధ్రులకు హిందువులకు భిన్నమైన సంస్కృతి కలదా? అట్టిసంస్కృతి మతసాంఘిక దూషితము Communal tinge కాదా? మరి ఆంధ్రభాషకు ప్రాముఖ్యత యెందులకు? మనదేశములకు రొట్టెకావలెను కాని భాషయెందుకు? ఆంధ్రభాషకూడ మతసాంఘికము (Communal) కాదా? ఈ ప్రకారముగా కొన్ని చిల్లరప్రశ్నలు ఒండురెండుతావుల తలయెత్తినవి.

నిజాంరాష్ట్రములోని విద్యావంతులలో ఒకొంసంఖ్యాకులు తమలోతాము ఉర్దూలోనే ముచ్చటించుటను గమనించినవారికి పై ప్రశ్నలలో వైచిత్ర్యమేమియుండదని విదితమగును. మనుష్యులు రొట్టెలకొరకు మాత్రమే పుట్టలేదు. (Mandoes not live by bread alone) అవని పశువులు కూడ చేయుచున్నవి అది ప్రకృతిధర్మమే మనిష్యునిలో విశేషమేమనగా వాడు నూతనసృష్టి చేయును, నిత్యాభివృద్ధి కాంక్ష. ఒక్కొక్కజాతిలో మహాపురుషులు బయలుదేరి ఆ జాతిసృతికై యెన్ని యో నూతనవిషయములు ప్రసాదించి పోవుచుందురు. అట్టివియును సాముదాయకమే సంస్కృతి సంస్కృతియనగా నాగరికత లలితకళలు, సారస్వతము, దైనందినాభివృద్ధి మున్నగు ఉత్తమగుణములన్నియు కలిసిన విశిష్టగుణము. ఒక్కమాటలో సంస్కృతినిర్వచించుట కష్టము దాని సంపూర్ణతత్త్వమును వివరింప కలసిన ఒకగ్రంథమే యవసరమగును ప్రకృతము పై నిర్వచనమాత్రముతో తృప్తిపడవలసియుండును, ప్రతిజాతికిని ప్రత్యేకత యుండును. హిందీ సంస్కృతికిని, ఆంగ్లసంస్కృతికిని జపాను సంస్కృతికిని, అరబసంస్కృతికిని ముఖ్యభేదములు విజ్ఞులకు గోచరించుచుండును.

అయితే ఆంధ్రులకును ఒక సంస్కృతికలదా? ఆంధ్రసంస్కృతి అంటే గోంగూర పచ్చడా అని ఒక ముఖ్యనాయకుడే వెక్కిరించినాడని యీ మధ్యనే తెలిసినది. సంస్కృతి యనగనేమో తెలియక దానిని గోంగూరపచ్చడితో కలిపి మాటలాడిన నాయకులచే నియమానుసారమైన మనగతికేమి చేయగలము? ఆంధ్రులకును ప్రత్యేక సంస్కృతికలదు. ఆంధ్రుని, అరవను, ౧౦గాలీని, పఠానులను చూచినవెంటనే వేరుపరచవచ్చును ఎందుకు? అదివారి వేషభాషలను బట్టియే? అందుచేత అనకలభాషాకాగను లాపరు లవారు,

"స్వస్థాన వేషభాషాభి మతా

స్సంతో రసప్రలబ్ధధియః"

అని సెలవిచ్చినారు. ఆంధ్రుల సంస్కృతి యెట్టిది దాని విశిష్టతయేమి? అనుదానిని గురించి ప్రత్యేకముగా వ్రాయవలసి యుండును, ఇప్పుడు సూచనమాత్రమే చేయబడును కొద్దిరోజులక్రిందట రాయిస్ టీకీఅను పత్రికలో నొకరు హైదరాబాదు పరిస్థితులను గూర్చి యిట్లువ్రాసిరి

"The Nizam may give a Lac to the Andhra university to expiate the sins of cutting at the root of Andhra culture in his State through urdu and for giving Islamic colouring to the educational picture"

అనగా —తన రాష్ట్రములో ఉర్దూద్వారా ఆంధ్ర సంస్కృతియొక్క మూలమునే ఛేదించినందుకును, రాష్ట్రవిద్యా స్వరూపమునకు తౌరుష్యవర్ణము నిచ్చినందులకును,తత్పాప పరిహారార్థము నిజాంగారు ఆంధ్రవిద్యాపీఠమునకు ఒక లక్షరూపాయీ లియ్యవచ్చును"

అభివృద్ధిపక్షమువారు తమ ఆశయములలో ఆంధ్రసంస్కృతి సంరక్షణమొకటి యని నిర్ణయించుకొనిన ఒక వారము దినాల తర్వాతనే ఒక ఆంగ్లపత్రికలో ఉర్దూవలన ఆంధ్ర సంస్కృతి సమూలముగా ఛేదింపబడుచున్నదని వ్రాయబడుట బాగుగా గమనింపదగిన యంశము.

నిన్నటి బొంబాయి క్రానికల్ లోనే ఒకరు ప్రత్యేక మహారాష్ట్ర మూటొయొక్క యావశ్యకత కారణములు మాపుము నిట్లువ్రాసినారు.

The Marathi speaking population in India of about 2 Crores of people and scattered over the six districts of C P four of Berar four of the Nizam's Dominions and Goa and Maharashtra proper, must be brought together in order that the common language common culture, common history, and common problems of theirs may receive the attention that they deserve"

అనగా—"హిందూదేశములో మరాటీ మాట్లాడునట్టి ౨ కోట్లజనులు నానా ప్రాంతములలో నిలిచిపోయినారు మధ్య పరగాణాలలో ౬ జిల్లాలలోను, బీరారులోని ౪ జిల్లాలలోను, గోవాలోను, నిజాము రాజ్యములోని ౪ జిల్లాలలోను అసలు మహారాష్ట్ర మీదులోను వీరున్నారు ఈ ప్రాంతముల వారినందరిని వారిభాష వారిసంస్కృతి వారి చరిత్ర వారి ప్రత్యేక సమస్యలు, బాగుగా విచారింపబడుటకై కేంద్రీకరింపవలసి యుండును"

పై వాక్యములవలన మహారాష్ట్రులకు ప్రత్యేకసంస్కృతి కలదని తద్వ్యాఖ్యనకర్త ఒప్పుకొనుచున్నాడు

ఆదేవిధముగా ఆంధ్రులకును ప్రత్యేక సంస్కృతికలదు. ఆంధ్రులనుండి వారిభాష, భాషలోని మడికారము, వారి భావములు, వారిశిల్పకళ, వారి జానపదుల పదములు (Folksongs) కథలు (Folklore) విశ్వాసములు (Beliefs) వారిచరిత్ర వారి సాంఘికాచారములు, తీసివేసిన తేపేవారు ఆడవిజాతులలో కలసిపోగలరు విజయనగర సామ్రాట్టులును, మధుర తంజాపురీ నాయకరాజులును, హిందూ మహమ్మదీయ శిల్ప సమ్మేళనము గావించి ప్రత్యేకశిల్పమును స్థాపించిరి.

ఆంధ్రులు తమభాషను క్రమక్రమముగా సంస్కరించి ప్రావ్యతను సమకూర్చి దక్షిణాపథమున కంతటికిని తర్వాతి కాలములో "కర్ణాటక సంగీతము" అను పేరుతో ప్రసిద్ధిగాంచిన సంగీతకళను ప్రసాదించిరి

మళయాళములో కథాకళి యనుపేరను గుజరాతులో గర్భనృత్యమనుపేరను, ఉత్తర హిందూస్థానములో రామలీల యనుపేరను ఈ విధముగా భారతభూమిలో నానా ప్రాంతములందు నానావిధములగు దేశీయ నృత్యములు కలవు ఆంధ్రులలో కూచిపూడి భాగవతులు మున్నగువారు అనుశ్రుతముగా కాపాడుచువచ్చిన నాట్యకళను ఈమధ్య పాశ్చాత్యులు మెచ్చుకొనినారు.

హిందువులందరికిని పండుగలు పర్వములు, ఒకటేయైనను భిన్నప్రాంతాలలో భిన్నపద్ధతులు కొన్నికలవు క్రొత్తగానుండు హోలీ,వసంతపంచమిలు ప్రత్యేక ప్రాముఖ్యత కలిగినట్టివి ఆదేవిధముగా తమిళులకు పొంగల్ పండుగ, అట్లే ఆంధ్రులకు ఉగాది, ఏరువాక పున్నము, వంటివి వారి ప్రత్యేకోత్సవములు.

ప్రతిజాతికిని కొన్ని ప్రత్యేకక్రీడలు వినోదములుకలవు ఆంధ్రులకును కొన్ని జాతీయక్రీడలు, వినోదములు ప్రాచీనమునుండి వచ్చినవి.

చిరగోను లేక బిళ్లంగోడు అను పేరుగల ఆటకేవల యాంధ్రులదే, మరియు ఉప్పనబట్టెల అనునదియు నట్టిదే

"ఉప్పులు చెఱుకే సుమదరయోగ్య

తలంబునకైరి కోటిలో

ఉప్పనబట్టెలాడునెడ నుప్పులు

చెత్తునగాక యాదవుల్"

అని నాచనసోముడు ఉదాహరించినాడు మరియు "పాచికలు" ఆటయు ఆంధ్రులదే ఆ యాటలోని సాంకేతిక పదములు (Terminology) అన్నియు అచ్చ తెనుగులే. నాచనసోముడు రుక్మిణీ కృష్ణులతో ఈతెనుగువారి యాట ఆడించినాడు,

"ఆత్తీవంట తీగదుగ

పత్తాదచ్చోకటంచి చావంచీరి

పెత్తిగ యిద్దుగ బ్బదలు

చిత్తంబున దలచినట్లు చేతికి తెచ్చుగా"

అని తన ఉత్తరహరివంశమున రుక్మిణీ చాకచక్యమును వర్ణించియున్నాడు పులిజూదము కూడ తెలుగువారిదే! కోళ్లపందెములు మన ఆంధ్ర వాఙ్మయములో పలుతావుల వర్ణింపబడినది మరియు దొమ్మరిఆటలు మున్నగు జాతీయ వినోదముల వివరాలు క్రీడాభిరామములో గానవగును.

ప్రతిజాతికిని ప్రత్యేక చరిత్ర యుండుటయేకాక ఆజాతిలోని వీరుల యుద్ధులు గానయుక్తముగా సంకీర్తనము చేయబడు చుండును. మహారాష్ట్రులలో "పోవాడాలు" కలవు మరియు రాజస్థానములోను నిట్టివే ఒహుళముగా నేటికిని కలవు వానికథలనే యాధారముగా జేసికొని "టాడ్" గారు రాజస్థాన కథావళిని రచించిరి ఆదేవిధముగా తెనుగువారికిని ప్రత్యే

[ఇక పేజి ౫ చూడు]







## నిజాంరాష్ట్ర ఆంధ్రనటకుల సమ్మేళనము

హైదరాబాద ఆంధ్ర యువజనసంఘ కార్యదర్శులగు శ్రీ వల్లూరి బసవరాజు గారిట్లు వ్రాయుచున్నారు—

(రాష్ట్రములోనున్న వివిధ నాటకసమాజముల ప్రదర్శనముల ఒకటే రంగస్థలముపైజరిపి దీనివలన ఆంధ్రనాట్యకళాభివృద్ధిని బడయుటకు వివిధ నటకులకు నాట్యకళాభిమానులకు పరిచయము గల్పించి, వీరిలో సోదరభావము పెంపొందింపజేయుటకు హైదరాబాదు ఆంధ్ర యువజన సంఘమువారు మాఘమాసములో, ఒక నాటకప్రదర్శనముల పోటీని హైదరాబాదులో జరుప నిశ్చయించినారు ఈ పోటీలో పాల్గొనదలచిన నాటక సమాజములవారు పోటీ వివరములకొఱకై కార్యదర్శితో ఉత్తర ప్రత్యుత్తరముల జరుపవచ్చును

నిజాంరాష్ట్ర ఆంధ్రనటకులసమావేశము పోటీనియమములు.

౧ ఆంధ్రకళాభివృద్ధికై పాటుబడుచున్న రాష్ట్రములోని నాటక సమాజము లన్నియు దీనిలో పాల్గొనవచ్చును.

౨ కనీసము నాలుగుసమాజములైనను పాల్గొనవిది పోటీ జరుపబడదు

౩ పుష్యబహుళం (జనవరి ౩౧) లోగా దరఖాస్తులు కార్యదర్శి పేర బంపుకొనవలయును

౪ పోటీ ప్రవేశరుసుము రు ౫ లు చెల్లింపవలెను

౫ దరఖాస్తుతోపాటు, నాటకముపేరు నటకులపేర్లు తెలియజేయవలెను.

౬ నాటక ప్రదర్శనమునకు కాలపరిమితి ౨ ఘంటలుమాత్రమే

౭ నటకులు తమదుస్తులను రంగులను, హార్మోనిస్టు, తబలిస్టులు, ఇతర పరికరములను, తామే వెంట తెచ్చుకొనవలెను (హాలు కర్టెనులు, హార్మోనియము తబలమునుకు ఉచితము)

౮ ఏదరఖాస్తునైనను స్వీకరింపకుండునట్టి హక్కు అహ్వానసంఘమునకు కలదు

౯ కార్యక్రమము ప్రకారము, ప్రదర్శనము జరుపలేకపోయిన ఆసమాజమును పోటీనుండి తొలగించు అధికారము అహ్వానసంఘమునకు గలదు

౧౦, కార్యక్రమములో అవసరమునట్టి మార్పులను గావించు అధికారముకూడ అహ్వానసంఘమునకు గలదు

౧౧ రాజకీయ విషయములకు, మతద్వేషములకు సంబంధించిన నాటకములు స్వీకరింపబడవు

౧౨ సాంఘిక నాటకములు, తక్కినవాటికన్న మిన్నగా పరిగణింపబడును.

౧౩ పోటీ అధికార నిర్ణయము ప్రకారము ఎక్కువమార్కులు పొందిన నాటక సమాజమునకు బహుమతి యొసగబడును,

౧౪, అందరికన్న శ్లాఘ్యముగా నటించిన నటకునకు గూడ వ్యక్తిపరముగా బహూకరింపబడును

౧౫ రంగస్థలము లోపల ఈక్రిందివారికి మాత్రమే ప్రవేశయుగలదు

నటకులు—(పేర్లు ముందుగానే తెలియపరచవలెను.)

ఇద్దరు రంగుచేయువారు

ఇద్దరు ప్రాంప్టరులు

ఇద్దరు కర్టెనులు లాగువారు

ఒక డైరక్టరు

౧౬. దినమునకు రెండు నాటకములకన్న ఎక్కువ ప్రదర్శింపబడవు

౧౭. పోటీలో పాల్గొను సమాజముల కార్యదర్శులకు అన్నిదినములు ఉచితపత్రికలు గలవు

౧౮. ఏసమాజమువారైనను, ఈపోటీకిఆహ్వాన సంఘము తరఫున టిక్కెట్లు అమ్ము అధికారము బొందగలరు.

౧౯. అట్టి అమ్మకపు రాబడిలో యూడవవంతు, ఆసమాజమునకు ఇవ్వబడును

౨౦ పోటీకి ఒక దినము ముందుగానే, తెక్కు అన్నిటిని సంఘ కార్యదర్శిగారికి అందచేయవలయును.

౨౧ అవసరమునుబట్టి విధింపబడు నియమములకన్నిటికి నటకులు బద్ధులై యుండవలెను.

౨౨ పోటీలో పాల్గొన్న నటకులకు టిక్కెట్లు సగముధర కివ్వబడును.

(ఇందులో అహ్వానసంఘమనగా ఆంధ్రయువజనసంఘము)

౨౩ ఒకే నటకుడు రెండు నాటకములలో నటించుటకు వీలులేదు.

౨౪. ఒకే నాటకమును రెండుసంఘములవారు ప్రదర్శింపదలచిన ముందుగా అందినదరఖాస్తునకు అనుమతివ్వబడును.

## మందిర విస్తారణనిధి

హైదరాబాద ౫౨౧౧

శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయ కార్యదర్శిగారిట్లు వ్రాయుచున్నారు,—

భాషానిలయముయొక్క మందిరమును పెంచి విశాలముగ చేయు నుద్దేశముతో కొన్నిమాసములక్రింద ఆరంభించిన ఉద్యమము ఆంధ్రమహాజనుల సంపూర్ణ సానుభూతి బడసినదని మనవిచేయుటకు సంతసించుచున్నాము. ఈ కార్యమునందు నిలయపు ఋణకళాగమునందలి ఇంటిని కొనుట మొదటిఅధ్యాయము ఇటీవల కార్యనిర్వాహక వర్గమువారు ఈఇంటిని హాలీ రు. ౨౫౦౦ లకు కొనుటకు నిశ్చయించిరి ౧౦౦౦ బయానా క్రింద ఇచ్చి ఒడంబడిక పత్రమును రిజిస్టరు చేయించియున్నారు. ఇంతకును మూలము విరాళములద్వారా ఆంధ్రమహాజనులే కార్యమునకు చేయూత నిచ్చుటయే యని వేరే మనవిచేయ అక్కరలేదు. కావున మందిర విస్తారణనిధికి విరాళములు వాగ్దానములు చేసిన దాతలందరును అత్యముచేసిండ తమతమ విరాళములను పంపి ఈకార్యమును త్వరలో పూర్తి చేయుటకు మాకు తోడ్పడ గోరుచున్నాము. బయానాపోగా మిగిలిన రు ౧౫౦౦ కొద్దికాలములో ఇచ్చివేసి పూర్తి రిజిస్టరు చేయించవలసియున్నది గావున విరాళము లెంత త్వరలో ప్రసాదించిన అంతమేలని విన్నవించుచున్నాము

## మీకు స్థానములేదు

ఐర్లండు ప్రభుత్వము ఆజ్ఞ

లండను జన ౧౦

స్వతంత్ర్య రాజ్యమగు ఐర్లండునందు నాటికి యూదుల విషయమై అనేకములగు చిక్కులు కలిగించుచున్నవి. యూదులను భీతావహపరచుటచే దేశమందలి పలుకుబడిగల యూదులను పోలీసువారు కాపలా కాయుచున్నారు. ప్రభుత్వమువారీ విషయమై తీవ్రముగా ఆలోచించుచున్నారు.

ప్రభుత్వము వారు త్వరలో కొంత నివారణ కలిగించనున్నారని తెలియుచున్నది.

"దేశమునుండి వెడలిపొండు లేదా ప్రాణముల కోల్పోవుదురు" అను దేశముల విరివిగా యూదులకు పత్రికలద్వారా, టెలిఫోనుల ద్వారా తెలుపబడుచున్నవి.

డబ్లిన్ నగరమందలి యొక రహస్య సంఘము వారు దేశమందున్న యూదుల విషయములో కఠినమగు పద్ధతుల నవలంబించుటకు ప్రోత్సహించుచున్నట్లు గలదు.

దేశమునందున్న యూదులపై ప్రత్యేకమగు పన్నులు విధింపవలయుననియు, పరిశ్రమలపై అధికారము వహించుటకు వీలులేదనియు, డివెలరాగారు వెంటనే దేశీయ పరిశ్రమల సంరక్షణార్థము వీరి యాధీనమందలి పరిశ్రమలపై కఠినమగు పన్నులు విధించవలయునని ప్రజలు ప్రభుత్వమునకు పదేపదే విశదపరచుచున్నారు.

## ప్రజల అపోహలు

సింగపూర్ జన ౧౦

సింగపూర్ కోస్తులకు చేరిన ౧౨ జపాను వారి రోడలలో యుద్ధ సామగ్రి, సామానుల కనబడును. ఇవి రేవులో చేర్చబడిన విచిత్రమగు అపోహలు కలుగుచున్నవి, కాని యింతవరకు ఏదియును మంచిగాని చెడ్డగాని జరుగలేదు.

## రైళ్ల రాకపోకలు

H. E. H ది నైజామ్స్ స్టేటురైల్వే
(పెద్దలైను)

చేరుట సికింద్రాబాదు, హైదరాబాదు, ఛి జి.

| | గం ని | గం.ని |
|---|---|---|
| నం. 11 ఖాజీపేట-హైద్రాబాద ఛి జి ప్యాసింజరు | 6-26 | 7-1 (బి) |
| నం. 2 వాడీ-బెజవాడ ప్యాసింజరు | 7-52 | 8-26 |
| నం. 1 బెజవాడ హైద్రాబాద ప్యాసింజరు | 15-0 | 15-41 (ఎ) |
| నం. 10 పల్లి విజయవాడ-సికింద్రాబాద ప్యాసింజరు | 20-30 | 20-1 |
| వెళ్లుట. | | |
| నం. 9 సికింద్రాబాద-పల్లి విజయవాడ ప్యాసింజరు | 7-20 | 7-56 |
| నం. 2 వాడి-బెజవాడ ప్యాసింజరు | 8-46 | 8-9 |
| నం. 12 హైద్రాబాద ఛి జి-ఖాజీపేట ప్యాసింజరు | 19-45 | 19-4 (బి) |
| నం. 1 సికింద్రాబాద-వాడి ప్యాసింజరు | 17-20 | 17-55 (బి) |

(చిన్నలైను)

చేరుట సికింద్రాబాదు, హైద్రాబాదు ఛి జి

| | గం ని | గం ని |
|---|---|---|
| నం. 31 మన్మాడ్-హైద్రాబాద యం జి ప్యాసింజరు | 6-50 | 7-34 |
| నం. 35 ద్రోణాచలం-సికింద్రాబాద ప్యాసింజరు | 16-50 | 16-18 |
| నం. 33 మన్మాడ్-హైద్రాబాద ఎం.జి. ప్యాసింజరు | 20-41 | 21-10 |
| వెళ్లుట | | |
| నం. 34 హైద్రాబాద ఎం జి. మన్మాడ్ ప్యాసింజరు | 7-33 | 6-50 |
| నం. 36 సికింద్రాబాద-ద్రోణాచలం ప్యాసింజరు | 7-0 | 7-24 |
| నం. 32 హైద్రాబాద-ఎం.జి. మన్మాడ్ ప్యాసింజరు | 20-0 | 19-5 |

నోటు — (ఎ) హైద్రాబాద ఛి.జి. చేరిన ... సికింద్రాబాద వెళ్లును. ఇతర సికింద్రాబాద నుండి 17-30 గంటలకు వాడికి బయలుదేరును.

(బి) ఈ ... ఖాజీపేటలో ఢిల్లి, మద్రాసు మధ్యనున్న పెద్ద గ్రాండుట్రంక్ యొక్క పెట్ రైళ్లలో, వార్ధా బెజవాడమధ్యగల మిక్సడ్ బండ్లతో కలుపును.

# గోలకొండపత్రిక

ఈశ్వర నామ సం||ర పుష్య శు|| ౧౨

గురువారము

## నిరుద్యోగసమస్యాపరిష్కారము

నేడు భారతదేశమును బాధించుచున్న అనేకము ఖ్యసమస్యలలో నిరుద్యోగ సమస్య యొకటి. అనగా అనేకులు మన దేశమందు బ్రతుకుదెరువులేక అల్లాడుచున్నారు. ఈ సమస్య కొన్ని యితర సమస్యలవలెగాక, ప్రపంచమంతటను వ్యాపించియున్న దగుటచే దీని ప్రాముఖ్యత అధికముగా గనుపించుచున్నది. ఇంగ్లాండు, అమెరికాయున్నగు ఇతర దేశములలో నిరుద్యోగులబాధను తొలగించుటకై ప్రభుత్వములు మిక్కిలి పట్టుదలతో కృషిచేయుచుండ మనదేశమందు అట్టిశ్రద్ధ చూపబడకుండుట విపరీతమగుటచే, దేశమందు ఈవిషయమై ఆందోళనచే నిరుద్యోగసమస్యకు మరికొంత ప్రాముఖ్యమువచ్చినది.

ఈ నిరుద్యోగసమస్య ఉదయించుటకు కారణములు ఇతర దేశములలో నివే మన దేశమందు కాకపోవచ్చును. ఉదాహరణార్థము ఒకటి రెండంశములను చెప్పెదము. మన దేశములో లేని పరిశ్రమల రూపమున అనేక జీవికలు అమెరికా, ఇంగ్లాండులవంటి ఇతర దేశములలోనుండియు అక్కడ నిరుద్యోగమున్నదనిన, మన దేశములోని కారణమే ఆ దేశముల కన్వయించ జాలదు. కదా! ఇట్టి ఇంకొకసంగతి చూడుడు. మన దేశములో విదేశీయులు ఉద్యోగములలో నున్నంతమంది ఇతర దేశములలో నుండరు. అనగా మన దేశములో నుండెడి కొద్దిజీవికలలోగూడ కొంతభాగము అన్యాక్రాంతమైనదని అర్థము. ఈకారణము కొంత నిరుద్యోగమునకు కారణము. ఈ కారణము ఎక్కువగా ఇంగ్లాండు అమెరికాలవంటి దేశములను బాధించి యుండజాలదు. సరియు ఇంతదూరము చెప్పిన విషయములను బట్టియే ఇపుడు నిరుద్యోగ సమస్య ఒక కారణముచే ఉదయించిన, ఈరోజు దానికి తగిన చికిత్సచేయగానే చాలదనియు తేలుచున్నది. ఏలనన, రేపీ రోగము మరియొక కారణముచే తిరిగి తలయెత్త గలదు. కారణము వేరై నను ఫలితమొకటియే, బాధయొకటియే. కనుక అసలు నిరుద్యోగము యొక్క ప్రస్తుత కారణములనేగాక మూలమున గల కారణముల నన్నిటిని పరిశీలించవలసిన అవసరము మనకేర్పడినది. భారతశాసనసభయగు అసెంబ్లీలో కాంగ్రెసుపక్షము వారిచే నిరుద్యోగసమస్యను గురించి ప్రతిపాదించబడనున్న తీర్మానము ఈ విషయములన్నిటిని గుర్తించియుండుటచే సమగ్రముగ నున్నది. ఈతీర్మానము తప్పక అన్ని పక్షములవారిచేతను ఆమోదించబడగలదని నమ్ముచున్నాము.

ఈతీర్మానమును కూర్చినవారి గతసంచికలో ప్రకటించబడినది తీర్మానమును మూడు ముఖ్య భాగములుగ విభజించవచ్చును. ఒకటి నిరుద్యోగ వ్యాప్తిని, నిరుద్యోగ కారణములను కూర్చిన వివరములను సేకరించుట రెండవది నిరుద్యోగ బాధానివారణకై ప్రస్తుతము వెంటనే చేయదగినపని. మూడవది శాశ్వతముగ ఇట్టినిరుద్యోగ నివారణ కేర్పాటుచేయుట. దేశమునందుగల నిరుద్యోగుల సంఖ్యనేగాక, ఆసంఖ్య మారుచుండుకాలవిధి ఎప్పటికప్పుడు స్థితిని విచారించి కనగొని తెలుపుటకు ఒకసంస్థ నేర్పరచుటకై భారత ప్రభుత్వము కోరబడుచున్నది, మరియు దేశమునందు వ్యాపించుచున్న నిరుద్యోగపరిష్కారమునకును, ఈసమస్యవ్యాప్తికి కారణముల నరయుటకును భారతశాసనసభ్యులతో గూడిన ఒక స్థాయి సంఘముకూడ, ఏర్పాటుచేయబడుటకు సూచించబడినది. పరిష్కారమార్గములలో మొట్టమొదట సూచించబడినది భారతదేశమందు ఉద్యోగములు భారతీయులకే నుండవలెనను ముఖ్యతత్త్వముపై ఆధారపడియుండునది. మన నిజాంరాష్ట్రములో నిరుద్యోగఘోషకు ప్రస్తుతము ఎక్కువగ నైర్ముల్కీల ఆక్రమణమే కారణమని నిరూపించబడియున్నది. తర్వాత చేయదగినపనులలో నూతన పరిశ్రమలను ప్రోత్సహించుటకు అనధికారులు ఎక్కువమంది సభ్యులుగగల సంస్థ నేర్పరచుటకై సూచించబడినది. మన నిజాంరాష్ట్రములో ఇండస్ట్రియల్ ట్రస్టుఫండు అనునది పరిశ్రమలను ప్రోత్సహించుటకై ఏర్పరచబడినది. కాని రాష్ట్రపరిశ్రమలయందు పరిగణింపదగినంత అభివృద్ధిలేదని తలచవలసియున్నది. ఇటీవల ప్రభుత్వమువారు రైల్వే అధికారి అధ్యక్షతన పరిశ్రమాభివృద్ధికి సౌకర్యము గలిగించుటకై కొన్ని సంస్థ ఏర్పాటుచేయబడినది. ఈ సంస్థయొక్క ప్రయత్నములచే ఆకొంత తీరినచో సంతోషించదగును. మరియొక సూచన ఇపుడు నిరుద్యోగులకు సహాయమొసగి, వారు గృహపరిశ్రమలచే జీవించుటకుప్రోత్సాహ మొసగవలెననునది. మన నిజాంరాష్ట్రములో ఇట్టి గృహపరిశ్రమ లనేకములు అభివృద్ధినొందుటకు ఆధారము లున్నవనుచున్నారు. ఈవిషయమై ప్రత్యేక శ్రద్ధవహించి విచారించి వాటి ఉద్ధరణకు ఒక ఏకోన్ముఖ విధానముపై ఏర్పాటుచేయుట అపేక్షించదగినది.

మొత్తముమీద సభలోనికాంగ్రెసుపార్టీవారు ప్రతిపాదింపదలచిన తీర్మానమునందు చాలవిలువగల సూచనలుగలవు ఈసూచనలను కార్యరూపమొందించి జయము పొందుటకు అప్పైవను చేయవలెనని సూచించబడినది. మనరాష్ట్రములో సరళపూర్ణముగ ఆలోచించి, ఏకోన్ముఖమైన ఒక్క పరిశ్రమాభివృద్ధి ప్రణాళికను (గృహపరిశ్రమలకుకూడ) నిర్ణయించి, దానిననుసరించుటవలన మంచిలాభముండగలదు. పరిస్థితుల మార్పులచే కలుగు నిరుద్యోగబాధను ఎప్పటికప్పుడు తొలగించుటకు మనముకూడ ఒక శాశ్వత సంస్థ నేర్పరచుకొనుట మంచి సూచనయేయని భావించెదము.

## ప్రభుత్వమువారొసగిన మాఫీలు

మ. ఘ. వ. నిజాంప్రభుత్వమువారు రైతుల మొరలను విని ఆబి పన్నులో మాపాయకు రెండణాలవంతున మాఫీ యొసగి కొంత సంతృప్తి కలిగించిరి కాని వ్యవసాయకులు, వరుసగా కొన్ని ఏండ్లుగా ఆర్థికస్థితి ననుభవించుచు, మరల వర్షములు కురియనందువలన అనుభవించవలసి వచ్చిన నష్టములో అనుకొనుటకు ఈమాఫీ సంపూర్ణముగా చాలదేమో. జిల్లాలనుండి మాకు తెలిసిన వార్తలను బట్టియు, మాకువంపబడిన లేఖలనుబట్టియు అధమపక్షము మాపాయకు నాలుగణాల మాఫీయైనను పొందగలమని రైతులు ఆశించినట్లు కనబడుచున్నది. గతసంచికలో ప్రకటించబడిన దేవరకొండ వార్త ఈ అభిప్రాయమునే బలపరచుచున్నది దేవరకొండ తాలూకా రైతుల మొరలపై మాఫీదారుగారు పునాస పన్నులో సింహాయకు ౮ అణాలు ప్రస్తుతము ఎరాయింనా యుంచుట కాజ్ఞాపించవలసి వచ్చినట్లు వార్తలోగలదు మహబూబునగరం, నల్లగొండ జిల్లాల రైతులు పునాస పన్నులోకూడ మాఫీని కోరుచున్నట్లును మరియొక వార్తయు గలదు. ఈశ్లోకలచే సూచించబడుచున్న రైతుల భారము తొలగించుటకు ప్రభుత్వాధికారులు ప్రయత్నించినయెడల రైతుల కృతజ్ఞతకు ఎంతో పాత్రులుకాగలరు.

## బిరుదుల నిరాకరణము

బొంబాయి జన ౧౦

బొంబాయి ప్రధానామాత్యులు శాసనసభయందు చక్రవర్తి చేత నొసంగబడు బిరుదుల నిరాకరించవలయునను ప్రతిపాదనపై చర్చలారంభమైనవి. ఇంతేగాక ౧౯౩౫ శాసనమునందు సూచించిన ఫెడరేషన్ దేశమునకు లాభదాయకము గాజాలకుండుటచే బ్రిటిష్ప్రభుత్వము ... దీనిని ... యీ రాష్ట్రములపైన ... జేయకుండుటకు ... ప్రతిపాదించవలయునని మరొక తీర్మానము ప్రతిపాదించిరి.

## టర్కీలో వైమానికబలము

అసంబోలు జనవరి ౧౦

ప్రభుత్వమువారు కేంద్రసభయందు టర్కీ వైమానికబలము మధ్యస్థిరముగ నుంచుటకు ౧౨ లక్షల పౌండ్లు నొసగుటకొక చిత్తుశాసనము ప్రవేశపెట్టిరి.

## "చైనా డే"

మదరాసు జన ౧౦

నగరమందలి వివిధ ప్రజాసంస్థలపక్షమున పక్షీమహమ్మదుగారి అధ్యక్షతక్రింద నొక బహిరంగసభ సమావేశపరచబడినది అనాయకులగు చీనా స్త్రీలపై, బాలురపై గావింపబడిన ఘాతుకకృత్యములు, వధలు విరసింపబడినవి నేడు చీనాయందు జరుగుచున్న సంఘర్షణము స్వాతంత్ర్యసమరమనియు, శక్తికొలది ప్రజలు వారికి సాయమొసర్పుటకు సంసిద్ధులనియు, దేశీయులు వెంటనే జపానువస్తువుల బహిష్కరించవలెననియు, కాంగ్రెసువారీ విషయమున తనసాధనము లాలోచించి అమలుపరచవలయునని ప్రజలు సుదోబోధించిరి ప్రజలనుండి చీనావారి సహాయార్థము ధనము వసూలు చేయబడినది.

## హైదరాబాదులో ప్లేగు

హైదరాబాదునగరములో ... వారమందు ... ప్లేగు తగిలెను సరిహద్దు గ్రామములలో ప్లేగు తగులకుండ ... మందికి ప్లేగునాకుండ టీకాలు తీయబడెను.

## వేతనాభివృద్ధికి ౨౦౦౦ కార్మికుల సమ్మె

మదరాసు జన ౧౧

తుమ్మానుకుర్ ఒట్టలగిర్ని లోని ౨౦౦౦ కార్మికులు వేతనాభివృద్ధికి సమ్మెకట్టిరి మిల్లు యజమానులు కార్మికుల కోరికలు నిరాకరించిరి. సమ్మెయందు పరిశీలకులు కార్మికులు చేయుసూచనలను గోచరించుచున్నవి

## గ్రామప్రజల నిరసన పదర్శనము

బొంబాయి జన ౧౧

నేడు బొంబాయి శాసనసభ సమావేశ మారంభమైనది రాష్ట్రమందలి వివిధగ్రామములనుండి వేలకొలది ప్రజలు శాంతముగా సభాభవనమునకు కలదు నిరసనము ప్రదర్శించిరి ప్రజలేదే ప్రాంతములవారో ప్లకార్డులవలన విశదపరచుచుండిరి. పోలీసువారొట్టిఅల్లరిగాని కలుగకుండ ప్రయత్నించిరి. ప్రదర్శకులు సమావేశమునందాటంకములు కలుగకుండునట్లు శాంతముగా, ప్రశంసనీయముగా ప్రవర్తించిరి.

ప్రధానామాత్యులు, డాక్టర్ అంబేద్కరుగారు నేటి సాయంకాలము ప్రదర్శన నాయకులతో కలిసి మాటలాడిరి. ఈసందర్భమున వీరినాయకులలో ౨౦ మందిని సభాభవనమందలి ప్రేక్షక భాగమునకు ఆహ్వానించబడిరి. వీరు సభావిధానములు కన్నులారగాంచిరి

## పోలీసువారికి ప్రత్యేకాధికారము

సింగపూరు జన ౧౧

"చైనాడే" సందర్భమున సుమారు ౧౦ వేల చీనా ప్రజల సూరేగింపును పోలీసువారు లాఠీలతో చెల్లాచెదరొనర్చిరి, ప్రజలు జాతీయ పతాకమును నూరేగింపుచుండిరి. సుమారు ౩౦ మంది అరెస్టుచేయబడిరి కమ్యూనిస్టుల వలన యీ అలజడి ప్రారంభమైనటుల అనుకొనబడుచున్నది నాయకులు తమ దుస్తులపై ధరించిన చిహ్నములు చీనావారి సర్వనాశనమును విశదపరచుచుండెను, ప్రభుత్వమువారు జనసమూహమును చెదరగొట్టుటకు, అక్రమసంఘములుగా ప్రజల సమావేశమును నిర్ణయించుటకు పోలీసు వారికి ప్రత్యేకాధికారము లొసగినటుల ప్రకటన వెలువడినది చీనాప్రజలు పోలీసు స్టేషనువద్ద తమ నిరసనమును ప్రదర్శించుచుండ పోలీసువారు కొందరిని అరెస్టుచేసిరి పోలీసువారు ప్రజలను వెళ్లుటకు ప్రబోధించ ప్రజలలో కొందరు వారిపై రాళ్ళు రువ్వినటులను, కొందరు పోలీసువారు గాయపడుటచే ఆస్పత్రికి పంపబడినటులను తెలియుచున్నది.

## చీనా విమానముల గతి

షాంఘాయి జన ౧౦

హ్యాంకింగు ముట్టడిసందర్భమున జపాను విమానముల వలన చీనా ౩౬ విమానములు క్రింద బడద్రోయబడినటుల జపాను వార్తలు తెలుపుచున్నవి.

## ఇటలీ ప్రదేశముపై బాంబులు

షాంఘాయి జన ౧౧

హ్యాంకింగు ముట్టడిసమయమున జపానువారు విసరిన బాంబులలో కొన్ని యిటలీవారి ఆధీన ప్రదేశములందుబడినవి. కాని యొట్టినష్టము కలుగలేదనవచ్చును. బాంబు విసరినవాడు వెంటనే పలాయితుడయ్యెను

## హిందూముస్లిం సఖ్యత సంప్రతింపులు

ఆజాదుగారు జిన్నాగారితో ఆలోచించుట

జిన్నాగారి కోరికలు

బొంబాయి జన ౧౦

హిందూముస్లిం సఖ్యతకై కాంగ్రెసువారి ప్రయత్నము సఫలపరచి అమలులోకి తెచ్చుటకై అబ్దుల్కలాం ఆజాదుగారు గాంధీమహాత్మునితో సుమారు రెండుగంటలకాలము ఆలోచించి, నిన్న జిన్నాగారితో యీవిషయమై ముచ్చటించిరి కాంగ్రెసు కార్యకారిణీసంఘమువారు యీవిషయమై తమసూచనలను కాంగ్రెసు సమావేశమున ప్రవేశపెట్టిన దక్కగా చర్చించుటకు, ఆలోచించుట కవకాశ మేర్పడగలదని జిన్నాగారు తమ అభిప్రాయములను దీకరించినటుల తెలియుచున్నది. ఇంతేగాక యీవిషయమునందు చెప్పుటకు మహాత్ముడి సూచనను ఆలోచించుటకు కొందరిని ఆహ్వానించవలయుననియు, అప్పుడీప్రయత్నము ఫలవంతమగునుననియు జిన్నాగారు తెలుప కలాంగారి విషయములను మహాత్ముని కెరింగించుటకు దాగానమొనరించిరి నిన్నరాత్రి కలాంగారు అక్కడ వెళ్లిరి

ఇటీవల జవహర్లాలు నెహ్రూగారిప్రకటన గురించి జిన్నాగారు కాంగ్రెసు కార్యకారిణీ సంఘమువారి యేయధికార సూచనమైనను ముస్లింలీగువారు స్వయముగా ఆలోచించగలరనియు, పండితుని ప్రకటనను జిన్నాగారు స్వాగత మొనరించుచున్నామనియు, కొంతవరకాప్రకటన యొనర్చబడినది అనుకూలముగా నున్నదనియు, దానియందుపయోగించిన శ్రీమహమ్మదుల సఖ్య భావమునుబట్టి విశదపరచుచున్న ఇస్లాము, భాషలను, ముస్లిం లీగుతో కాంగ్రెసు సమముగా ప్రవర్తించుటకు పర్యవసిద్ధముగా గలదని యిదివరకే విశ్వాసము కలిగింపబడవలయుననియు, "మేము సంపూర్ణముగా మా సంరక్షణమును కోరుచున్నాము, దీనివలన మామతము, సంస్కృతి, భాష, రాజకీయ పత్త్యముల సంరక్షణ కలిగితీరవలయును. దేశము యొక్క పరిపాలనమునందు మాకు తగు స్థానము కలుగవలయును" అని అపోసితోడు ప్రతినిధితో విశదపరచిరి.

## ఔరంగాబాదులో నైజాం రైల్వే హోటలు

నైజాం రైల్వేవారు మరియొక సౌకర్యము నేర్పరచుట

ఔరంగాబాదులో నైజాం రైల్వేవారు హోటలు నిర్మించుచున్నారు. అది పూర్తి కావచ్చుచున్నది. రెండు మూడు వారములలో యాత్రికుల ఉపయోగమునకు వచ్చును.

ఈహోటలు ఔరంగాబాదు పట్టణమువెలుపల ఆదర్శప్రాయమైన స్థలములో ఎత్తైన ప్రదేశమందున్నది. అక్కడినుండి చుట్టుప్రక్కల నుండు ప్రదేశమంతయు కనుపించును. ఈహోటలు నవీన తమ పద్ధతులపై నిర్మించబడినది. యాత్రికుల సౌఖ్యము కొరకును సౌకర్యముకొరకును కావలసిన నవీన కొలవు అవసరములన్నియు సమకూర్చబడినవి. నవీన పారిశుద్ధ్యపు యేర్పాటులుకూడ చేయబడినవి. ప్రతి గదికిని, స్నానపుగదులును, మరుగుదొడ్లును, వేన్నీళ్లు చన్నీళ్లును అమర్చబడియున్నవి.

యెలెక్ట్రిక్ దీపములు, పంకాలు, మంచి పడక గదులు, టెన్నిస్ కోర్టులు మరికొన్ని సౌకర్యములు గలవు. ఒక్కగది తీసికొనువారికి రోజుకు ౧౨ రూపాయలును, రెండు గదులు తీసికొనువారలకు రోజుకు రూ ౨౦లు ఛార్జి అగును.

హోటలువద్ద నుండి యాత్రికుల సౌకర్యమునకై భాడ్గికారులు కిరాయపై దొరకగలవు. మరియు నైజాంరైల్వేవారిచే ప్రత్యేకముగా అక్కడ సంచరించుటకై నిర్ణయమైన ఎవి నిదికుండి పట్టువిలాసపు మోటారు లోంబండ్లు నడచుచుండును.

ప్రపంచప్రసిద్ధములైన అజంతా, ఎల్లోరా గుహలకుపోవు యాత్రికులు చిరకాలముగా ఔరంగాబాదులో మంచి హోటలు యొక్క అవసరము గలిగియుండిరి. మ. ఘ. వ. నైజాం స్టేటు రైల్వే పరిపాలకుల ఉద్యమమువలన ఈ క్రొత్త నిర్మాణము ఈ దర్శనీయస్థలములకు ఎక్కువమంది యాత్రికులను ఆకర్షించగలదని ఆశించబడుచున్నది

ఇతర వివరములకు, రాదలచు అభిమానులు సికింద్రాబాదులో నుండు మ. ఘ. వ. నిజాం స్టేటురైల్వే చీఫ్ కమర్షియల్ మేనేజరులతో విచారించి, ఈ మంచి హోటలునుగూర్చి ప్రకటించబడిన అందమైన చిన్న పుస్తకము ప్రతిసోకదానిని పొందుట మంచిది.

## మిషనాస్పత్రిపై బాంబు

హాంకాంగు జన ౧౦

జపానువిమానములు కోయంగ్సి రాజధాని నగరమగు హ్యాంగుసగరమును ముట్టడించెను. విమానములనుండి నగరముపై విసరబడిన బాంబులలో కొన్ని ఫరాసు కేథొలిక్ మిషనాసుపత్రి పై బడినవి. ఈబాంబుల వర్షమువలన చీనా ప్రజలకు అపరిమితమగు నష్టము సంభవించినది

## టాగూరు కవిదానము

కలకత్తా జనవరి ౧౧

రవీంద్రనాథ టాగూరుగారు శాంతినికేతనము నిధికి ఆయుదుమార్ల రూపాయిలు విరాళముగా నొసగిరి ఈమొత్తము కాంగ్రెసు అధ్యక్షులగు పండిత జవహర్లాలు నెహ్రూగారికిపంపబడుచున్నది.

# హిందూ మహమ్మదీయ ఐకమత్యము

## నెహ్రూగారి ప్రకటనకు మహమ్మదీయ నాయకుల సంతోషము

అలహాబాదు జనవరి ౧౧

హిందూ మహమ్మదీయ సఖ్యతను గూర్చి ఇటీవల పండిత జవహర్లాలు నెహ్రూగారు గావించిన ప్రకటన సంతోషప్రదమైనదని లక్నో మహమ్మదీయ నాయకులు భావించుచున్నారు. కాంగ్రెసు అధ్యక్షుని ప్రకటనను గూర్చి త్వరలోనే ముస్లిం లీగు కార్యాలయమును మహమ్మదాలీ జిన్నాగారి ప్రకటన ద్వారా వివరణ గావించనున్నారు.

ఛత్తారీ నవాబు "నేను నెహ్రూగారి ప్రకటనను స్వాగతమిచ్చుచున్నాను, ముస్లింలీగు తీర్మానము కొనసాగింపబడును. సత్వరమే దేశ యొక్క అధికసంఖ్యాకులగు నిర్ధారణమైన ఈ కాపట్యమును నివారణ గావించుటకై రెండు పక్షములును నిరంతరకృషి సలిపి ఫలప్రదమగునని దృఢముగ విశ్వసించుచున్నాను" అని అభిప్రాయము ప్రకటించిరి.

నవాబు మహమ్మదు ఇస్మాయిల్ ఖాన్-మీరట్, కాంగ్రెసు అధ్యక్షుడు తన ప్రకటన ప్రతిపంపిన ప్రకటనను స్వాగతమిచ్చుచు "తాంత్రికమునుండి జిన్నాగారి ప్రకటన గావించెదరు. సరదారు మహమూదాబాదు నవాబు వారల్లవించి యున్నారు" అని తెలిపిరి.

పండిత నెహ్రూగారికిని, ముస్లింలీగు లీగు నాయకులగు నవాబు మహమ్మదు ఇస్మాయిలు, ఖలీకుజ్జమాన్‌గారలకు ఉత్తర ప్రత్యుత్తరములు జరుగుచున్నవి ఉత్తరప్రత్యుత్తరములు రహస్యముగా నుంచబడుచున్నవి.

యునైటెడు ముస్లింలీగు సభ్యులుగానుండిన, జమియ్యతుల్ ఉల్మా కార్యదర్శియగు మౌలానా అహమదు సయీదుగారు జిన్నాగారికంటె ద్వారా నెహ్రూగారి ప్రకటనకు సంతోషము ప్రకటించుచు "మహమ్మదీయ సంఘములో సంప్రతింపులుజరిపి యైకమత్యమును స్థిరపరచు అవసరము అధికముగా కలదు" అని తెలిపిరి.

జమియ్యతు కేంద్రమున అధ్యక్షుల ప్రకటనను గూర్చి అభిప్రాయముదుగా ప్రకటన కొనగ నిరాకరించిరి.

## ఉరిశిక్ష

జరూఖేమలం జనవరి

సైనిక న్యాయస్థానమువారు ట్రాన్సుబర్డర్ యిండోర్ ౧౯ సంఖ్యాయుతనిద్ద ౧౯ రైఫిలు తోటాలుండెనను నేరముపై యురిశిక్ష విధించిరి.

అతోటాలు విక్రయించుటకు సమకూర్చబడి యుండెనని నిందితుని పక్షమునుండి వాదింపబడినను న్యాయస్థానమువారు గమనించలేదు

## క్రికెటు

వల్లూరి బసవరాజు

లార్డు టెన్నిసను జట్టు, అఖిలభారతీయ జట్టులో, మొన్న కలకత్తాలో ఓడిపోయిన తరువాత వీరిపర్యటనములో కొన్ని మార్పులు కలుగవచ్చునని వదంతులు బయలుదేరినవి ఇంతవరకు పొందుపరచెయులో, రెండు వారు గెలిచిరి. ఒక్కటి మనవారు గెలిచిరి. మద్రాసులో జరుగగల నాలుగవ పందెములో మనవారు గెలువగలరను ఆశలుకూడా తెలిపినవి. అట్లయితే, గెలుపోటములు నిర్ణయించుటకు ఐదవపందె మాడవలసియుండును. కావున, కొలంబో సింహళములో పర్యటనము అపించి మార్చి నెల మధ్యలో, బొంబాయిలో ఈ ఐదవ పందెమును జరుపవచ్చునని వదంతి గలదు.

కానీ, క్రికెట్టు ప్రపంచములో పేరుగాంచి ప్రాపంచిక ప్రాముఖ్యత సంపాదించిన సి. కె. నాయుడుగారు నాయకుడుగా నియమింపబడగలరని వదంతి బయలుదేరినది. ప్రస్తుతము మదరాసులో జరుగు నాలుగవ పందెమునకు ఇప్పుడున్న మర్చెంటుగారే నాయకత్వము వహించుదురు నాలుగవ పందెమును గెలుచుటకు మనవారు విశ్వప్రయత్నము సలుపుచున్నారు. మనవారు దీనిని గెలిచితిరా బొంబాయిలో జరుగగల ఐదవ పందెమునకు ప్రాముఖ్యత ఏర్పడి, విరివిగా రాబడివచ్చును.

మన హైదరాబాదులో ఈజట్టు జనవరి ౨౨, ౨౩, ౨౪, తేదీలలో ఆడును. నవాబు మొయినిద్దౌలా బహద్దరుగారి జట్టులో కొంతమంది దేశములో పేరుగల యోధులుగూడ పాల్గొనుచున్నారు. జిల్లాలనుండి వచ్చు ప్రేక్షకుల అవకాశముల కొరకై మన రైల్వేవారు, ప్రతిస్టేషనునుండి హైదరాబాదుకు రానుపోను టిక్కెట్లు చౌకధరలో ఇచ్చుటకు నిశ్చయించినారు.

3, దినములు ఆటనుచూచు టిక్కెట్లనుగూడ రైల్వేవారే ఇవ్వగలరు. ఇట్టి అవకాశమును గల్పించినందులకు రైల్వేవారిని ప్రశంసింపవలసి యున్నది.

అయితే నిన్న, ఇవ్వాళ, ఒకవదంతి బయలుదేరినది. సర్ ప్రాయిబహద్దరుగారు ఇక్కడికి వచ్చుచున్నారు గదా! వారిక్కడయుండునప్పుడే, ఈపందెములు జరిగితే బాగుండదాయని అంటున్నారు ప్రజలు. అట్టిది నిజమైన పందెము ౨౭, ౨ తేదిలోగానే మొదలగును

## దేశభాషలద్వారా విద్యాప్రబోధము

బీహారు ప్రభుత్వమువారు దేశభాషలద్వారా విద్యాప్రబోధము గావించుటకై అభిప్రాయము అనుకనుగొన భారతదేశ విద్యా ప్రవీణులను త్వరలోనే ఆహ్వానింప నున్నారని తెలియుచున్నది.

ఈసందర్భమున బోధనాభాష నేవిధముగా నిర్ణయింపవలయునను విషయములనుగూర్చి సూచనలను గావించుటకై యొక కమిటీ యేర్పడనున్నది.

## మహబూబునగర గ్రంథాలయ పునరుద్ధరణ

### స్థాయిసంఘ యువకుల కార్యదీక్ష

(గోలకొండ విలేఖరి)

మహబూబునగరము జనవరి ౧౧

రుధిరోద్గారి సంవత్సర భాద్రపదశుద్ధ బుధవారం నాడు మహబూబునగరంలో "బాలసరస్వతీయాంధ్రభాషానిలయము" అనుపేర ఒక గ్రంథాలయము స్థాపింపబడియుండెను అప్పటి అధికార అనధికార సభ్యులందరు ఆగ్రంథాలయమునందు మిక్కిలి సానుభూతి గలవారై యుండుటచే అప్పుడాగ్రంథాలయము దిగ్విజయముగా ప్రకాశించుచుండెను. అప్పటి పోలీసు సూపరెంటెండెంటు, నాజంజిల్లా మొదలగువారి అధ్యక్షతక్రింద యెన్నియో సభలు జరిగినవి. గ్రంథాలయపక్షమున యెందరికో సన్మానపత్రములు సమర్పింపబడియుండెను కాని కొంతకాలము అట్లు జరిగినపిమ్మట కొన్ని కారణముల వలన నీగ్రంథాలయము నిద్రలోయెను యీ పదిపండ్రెండు సంవత్సరములనుండి గాఢనిద్రయందుండెను కాని ఇటీవల స్థానికయువకులు, ముఖ్యముగా శ్రీయుతులు, హకీం వేంకటనారాయణ, పుల్లయ్య శంకరయ్య మున్నగువారలు మహబూబు నగరంవంటి జిల్లాస్థానములో ఒక సరస్వతీనిలయమైన లేమిచే గొప్పలోపమును తొలగించుటకై బద్ధకంకణులై ఉత్సాహము పుట్టినిల్లయి నిరంతర ప్రజాహిత కార్యాసక్తులగు శ్రీయుత ఎం. నారాయణరావు హైకోర్టు వకీలుగారికి చేదోడుగా నిలచుటవలన మరల నీగ్రంథాలయము పునరుద్ధరించుటకు అవకాశము కలిగినది. పైయువకులు గాఢ ఆంధ్రాభిమానులు. చేబట్టిన కార్యమును కొనసాగించు దక్షతకలవారు. శ్రీయుత నారాయణరావుగారినిగురించి చెప్పుట సూర్యుని దివిటితో చూపుటయగును వీరికి గ్రంథాలయముపైన గాఢాభిమానము గలదు. ప్రభుత్వోద్యోగులుకూడా యెందరో గలరు వీరందరి కృషిఫలితముగా "శ్రీ బాలసరస్వతీ ఆంధ్రగ్రంథాలయము" పుష్యశు ౫ (౬ జనవరి ౧౯౩౮) గురువారమునాడు పునస్థాపింపబడినది పూర్వము గ్రంథాలయముండిన విశాలమైన యింటియందే గ్రంథాలయము స్థాపింపబడినది భృత్యుని నియామకము గూడ జరిగినది ఈదిగువపత్రికలను అభిమానులు కొందరు గ్రంథాలయమునకు దానముగా నిచ్చుచున్నారు దాదాపు యిరవైమంది పాఠకులు వచ్చుచున్నారు.

౧ ఆంధ్ర వారపత్రిక
౨, గోలకొండ పత్రిక
౩, దక్కను వైశ్యపత్రిక
౪, వాహినీపత్రిక
౫, ప్రతిభ
౬ హిందు (ఆంగ్లము)
౭, నేషనల్ పాథ (ఆంగ్లము)
౮ ముషీరు (ఉర్దూ రిన)
౯, సైఫాంగ్ కేటు (ఉర్దూవార)
౧౦ అర్యవీర ( ,, )

గ్రంథాలయమునకు యీ దిగువ సభ్యులు కార్యనిర్వాహకులుగా యెన్నుకొనబడిరి.

అధ్యక్షులు
శ్రీయుత ఎ. శంకరరావుగారు హైకోర్టు వకీలు
కార్యదర్శి
శ్రీయుత ఎం. నారాయణరావుగారు హైకోర్టు వకీలు
సహాయ కార్యదర్శి
శ్రీయుత వం. వేంకటరావుగారు
పుస్తకాధ్యక్షుడు
శ్రీయుత శంకరయ్యగారు
కార్యనిర్వాహక వర్గము
౧. శ్రీయుత కే రామారెడ్డిగారు హైకోర్టు వకీలు
౨ ,, పుల్లయ్యగారు
౩ ,, వేంకటనారాయణగారు హకీం
౪. ,, శంకరయ్య గుప్తగారు
౫ , పి నరసింహారావుగారు హైకోర్టు వకీలు
౬. ,, హనుమంతరావుగారు

గ్రంథాలయమున ప్రస్తుతము దాదాపు (౧౦౦) గ్రంథములుకలవు. కాని స్థానిక విద్యాభిమానుల సంఖ్యనుబట్టి యీ గ్రంథములు సరిపోవు. గ్రంథాలయముపైన అభిమానముగల మహాశయులు యిట్టి అవసర సమయమున తమ యొద్దనున్న గ్రంథములను గ్రంథాలయమునకు దానమొసగిన కృతజ్ఞతతో స్వీకరింపబడుననియు ఇట్టివారి నామములను, గ్రంథాలయమునకు విరాళముల నసుగ్రహించు దాతల నామములను పత్రికాముఖమున ప్రకటింపబడునని కార్యదర్శిగారు వెల్లడపరచిరి.

## జిమ్ములో ధనలక్ష్మి

జమ్ము జనవరి

జమ్ముయందలి అబాడి వీధియందు పాతరయున్న విషయము తెలియగనే పోలీసువారు ప్రవేశమును ఆక్రమించుకొని త్రవ్వట మారంభించిరి. ఇంతవరకనేక ప్రాచీనకాలపు వెండి నాణెములు చిక్కినవి.

## జిల్లా బోర్డు అధ్యక్షునిపై అభియోగము

అలహాబాదు జనవరి ౧౧

సంయుక్తరాష్ట్ర ప్రభుత్వమువారు మురాదాబాదు జిల్లా సంఘాధ్యక్షునిపై వారుగారిచే సంక్రమించిన యెన్నికలముయొక్క సంఘము యొక్క ఇద్దరుసభ్యులను అంచనాలు పొరగెనని నేరారోపణగావించి వారిపై ఫౌజ్దారి అభియోగమును నడుపనిశ్చయించుకొన్నారు ఈ అభియోగవిషయమున మొదట ప్రభుత్వమువారు సాక్ష్యములను గైకొని ఇపుడు న్యాయస్థానమందు విచారణ జరుపుట కనుమతియొసగబడినది.

## ప్రకటన

ఇందుమూలకముగా గాన ప్రవీణులకు మరియు బ్రాహ్మణ్యులు మరియు మామూల్‌దార్లు వగైరాలకు తెలియచేయుట యేమనగా ప్రామాణికాలము ననుసరించి గద్వాల శ్రీ శ్రీ చెన్నకేశవస్వామి వుత్సవ సమయమందు యివ్వబడేసంభావన మామూల్ వగైరా యివ్వబడదు వక్షు.

మరహూదన్ ఖుతుముంతజం
దేవస్థానం గద్వాల.

## బ్రిటిషువారి నిరసనము

హంఘాయి జనవరి ౧౦

బ్రిటిషు కాన్సల్ జనరల్‌యగు సార్జర్ ఫిలిప్పు జపాను ప్రతినిధులకు ఒకకొన్ని మొటుకద్ద మేజరు టర్పర్ లీపుపై దాడిజరిపినందులకు తమనిరసనము ప్రకటించి తెలియపరచి యీవిషయము త్వరలో విచారింపబడునని ఒకకొన్ని టుగారుత్తరముద్వారా వెల్లడపరచిరి.

## షహీదుగంజు అప్పీలు నిరాకరణము

లాహోరు జనవరి ౧౦

సర్ షరీఫుద్దీన్‌గారు అస్వస్థులుగానుండుటచే షహీదుగంజు మసీదు అభియోగపు అప్పీలు తీర్పు జనవరి నెలాఖరువరకు వాయిదా పడవచ్చును. కాని అటుల ప్రైవీ కౌన్సిలుకు అప్పీలు నిరాకరింపబడినది







ముద్రాపకుడు సురవరం ప్రతాపరెడ్డి … గోలకొండ పత్రిక ఆఫీసు

## ఆంధ్రసంస్కృతి

[వెనుకటి తరువాయి]

క స్థానిక చరిత్రలను, ఆ చరిత్రలను గానముచేయు జాతులనుకలవు. ఈ స్థానిక చరిత్రలను పుద్దులనియు, దంపానికథలనియు, జంగం కథలనియు, నేడును పిలిచి చెప్పువారు పిచ్చుకుంట్లవారును, జంగాలును, మన్నగువారు ఇట్లు చూపించు మొదలు పెట్టిన విషయము పోగొట్టుకొనుచున్నను ప్రకృతి ఎంతమాత్రము చాలు ననుకొనుడు.

ఆంధ్ర సంస్కృతికై కృషిచేయుట తప్పనియు, గ్యాంకల్ల సాగరలల్ల అనియు, వాదించువారికి "హిందూ రంజయతి" ఆంధ్ర హిందూ సంస్కృతులలో నతగా భేదములేదని వాదించువారు ఆంధ్ర సంస్కృతి మహావేశ దూషితమై భిన్నమతిక అవాదులు వెలసిన ఈ కాలములో అభిసంధియను కొరని వాదింపనున్నది. ఆరేడు శతములలో త్రోక్య మేమాత్రమును కలిగించుకొనని సర్వమత సామరస్యము ఉత్తమ సంస్కృతి యున్నయించుచుంటును ద్వేషదర్పమే అభివృద్ధి పతుసుకై యున్నదనుట వారియొక్క ముఖములో తమ సంస్కృతి రక్షణమును చెప్పుటయే తార్కాణము.

తన మాతృభూమిని, మాతృభాషను, జాతిని సంస్కృతిని పోషణచేయునట్టి వాడిని, నిరసించువానిని, కుహ కభిమానమైన ప్రకటించువానిని, ఏజేతని లో చేర్పవలెనో యేమో! ఆంధ్రసంస్కృతికిని హిందూ సంస్కృతికిని అంతరమును భేదము కలదని ఎవ్వరైన వాదించినను అందేతప్పను కానేరాదు. హిందూ సంస్కృతి సంరక్షణకై హిందువులు కృషిసల్పినఅది సాంఘిక పద్ధతి (Communal) కొరుస గర్హ్యమైనదని వితండవాదము చేయువాడు వింతవానికిగా నుండును. ఆత్మసంరక్షణము, స్వకుల సంరక్షణము తన్ సంస్కృతి సంరక్షణము చేసికొనుట ఇతరమతస్థులను, ఇతరమతములను, ఇతరసంస్కృతులను దూషించడమనిగా ద్వేషించడమని గాని, "ధ్వంసించడమ"ని గాని, ఎవ్వరును చెప్పసాహసించరు. వితండవాదియై ప్రతి విషయమును పరిహసన్మను తప్పబట్టుటచేత గానివాని పని గాకుండును. ఆంధ్ర సంస్కృతి మతదూషితకమువేసైన హరిజనసేవ చేయువారి సేవనవలెన? హరిజనులకును హిందువులకు సంబంధము లేదనవలెనా? ఆయుర్వేదవైద్యము కేవలము హిందూ సంస్కృతితో సంబంధముకలది. అందుచేత హిందువులు కాని వారు ఆయుర్వేదౌషధములను ముట్టరాదు నచ్చినచో వారినికాకన మానరాదని వాదించిన దెట్లుండును! అదేవిధముగా యూనాని వైద్యమును, అలోపాతిక్ వైద్యమును భిన్న సంస్కృతుల సంబంధము కలవి. అందుచేత హిందువులనువారు వాటినివాడవని ముక్కురించి కొనిన శ్రేయోదాయకముగా నుండనేరదు.

అయితే మత భేదముల పాటింపకుండిన నీ భాషాప్రాముఖ్యత యెందుకని మరల ప్రశ్నింపవచ్చును. నిజాం రాష్ట్రములో నాలుకు ముఖ్యభాషలు కలవు. అందు ఉర్దూ విశేషముగా ముసల్మానుల మాతృభాషయు' రాజభాషయు, ప్రభుత్వభాషయునైయున్నది. ఈ రాష్ట్రములో జరిగినట్టి ఉర్దూభాషాభివృద్ధి యూనావ్యాదరతదేశమం దెందును జరుగుటలేదు. హిందీ ప్రచారమునకు భిన్నముగా ఉర్దూ ప్రచారమును భారతదేశమం దంతటను నిచ్చటి కొందరు కార్యాలు చేయుచున్నారు. అదేవిధముగా ఆంధ్రులు సర్వత్ర తమభాషావ్యాప్తి ప్రచారము చేయుచున్నను, తమ ప్రత్యేకతనైనను కాపాడుకొనవలెనియుండును. నిజామాంధ్రులు తమ యభివృద్ధికి కృషిసలుపకున్నను ఉన్నదిపోగొట్టుకొనకుండుటకైనను ప్రయత్నించిన తప్పు కానేరదు.

భాషకును మతమునకును ముడిపెట్టుట సమంజసముకాదు. గూర్జరములో భిన్నభిన్న భాషలున్నవి. అందు అనేకభాషలవారికి ఒకేక్రైస్తవమతముకలదు. మరియు ఒకేభాష మాట్లాడు వారిలో అనేకమతములు కలవు. హిందూదేశమునను ఇవేపరిస్థితులుకలవు. భారతీయ మహమ్మదీయులకు ఒక ఉర్దూ మాత్రమే మాతృభాష కాదు. ఆంధ్రులకు పింజారీలు (దూదేకులవారు) తమిళులకు లబ్బేలు, గుజరాతీలకు ఖోజాలు, మహారాష్ట్రులకు కచ్చీమైమనులు, మళయాళీలకు మాప్లాలు, వీరందరును ఉర్దూ నెరుగని ముసల్మానులు. ఆంధ్రులలో కేవలము హిందువులేకాక లక్షలకొలది క్రైస్తవమహమ్మదీయులుకలరు. పింజారీలు రాము తురకలైనను తమమాతృభాషయగు తెనుగును త్యాగమునిచ్చుటకు ఉర్దూస్వీకారము చేయలేదు. మరియు ఆంధ్రక్రైస్తవులు తెల్లవారలమతములో చేరినామనిగర్వించి తెనుగు చెరపరచవలెనా? గోరాంగరపన్నకేయనేయో భాషించి ఆంగ్లమును చేపట్టలేదు. కావున భాష భిన్నమతస్థులలో సాంస్కృతికసామ్యమే కాని విరోధ మహత్వమును కలిగించనేరదు.

నిజామాంధ్రులలో— అందు ముఖ్యముగా గ్రామజనులలో— ప్రజాభివృద్ధి సత్వరముగా కలిగింపవలెననిన ప్రభుత్వముకోరిన ప్రజాహితచింతకులుగాని, గ్రామజనుల భాషనువదిలి వారికి తెలియనిభాషలో ప్రబోధము చేయుటవలన వారి ఉద్దేశమును పూరించుటగా నుండును. ఆంధ్రులు తమ సర్వవ్యవహారములు ఆంధ్రభాషలోనేకాక, మరాఠీలోనో ఉర్దూలోనో జరుపుకొనుట వాస్తవమైనను గొరవమూలమునకు నష్టదాయకమునకైయుండును. ఇంగ్లిషువారు జపానుభాషలోనో, జర్మనుభాషలోనో తమజాతి వ్యవహారములను జరుపుకొనరు అంతదూరమే మరుపోవలెను. మననిజాంరాష్ట్రీ ముసల్మానులు తెలంగాణములో నుండినవారైనను తమ వ్యవహారము అన్నిటిని తెనుగులో జరుపుకొనరు, ఉర్దూలో జరుపుకొనుచున్నారని ఏబుద్ధిమంతుడు వారితో తగవులాడబోడు. మనదేశములో కొందరుకొన్ని యుక్తస్థానములను ఆక్రమించుకొని తమ యుండినవి మరణమందిలో నించినా వాలని వారికై కలప్రపంచ సాధ్వత్వ సిద్ధాంతముల నాగిపోయినందున ఆ భాషలనుగూర్చి తమవాళ్ళకు తెలియవలెను. జనానకట్టినారు వారు రక్తిసుకరప్రమునకు యాధార్థ్యమును ఎంత త్వరగా గ్రహించిన అంత మేలుపొందినవారగుదురు.

తెలంగాణా రైతులలో వ్యాప్తిపొందుచున్నట్టి శక్తి

## హైద్రాబాద ప్రజాపరిషత్తు

హైదరాబాద జనపరిషత్తువారు ఇంస్థానమునందు రాజకీయ సంస్కరణముల గురించి ప్రజలకు ఒకటిగ ఆరు వందల ప్రశ్నావలియను వ్యక్తులనుండి సంస్థలనుండి ఇంతవరకు 300 ప్రత్యుత్తరములు అందినవని గలవు. వీనిలో జిల్లాలనుండియే యెక్కువగవచ్చెనని చేరినవని ప్రస్తుత నగరమునుండి తగినన్ని ప్రత్యుత్తరములు రాకుండుటచే పరిషత్తువారి కొతపర్యముగా గలదు. వచ్చినవానిలో ఆ మాత్రము శ్రీమంతుడు, మిగతవి వకీళ్లు, రైతులనుండి వచ్చినవి యుఁడుచ్చుడు హైద్రాబాద కాంగ్రెసుకమిటీ, ఇండియన్ క్రిస్టియన్ సంఘము, ఆదిహిందూసంఘ సంస్కారసంఘము, అంబేద్కరుగారి యువజనసంఘము, ఆంధ్రజిల్లాసంఘములు, మహారాష్ట్ర జిల్లాసంఘములు, కన్నడసంఘములు, తిబ్బియా వారి ఫెడరేషన్ మొదలగు ప్రజాహితసంస్థలనుండి జవాబులు చేరినవి ఈ ప్రత్యుత్తరము లన్నిటిని కమిటీవారు విమర్శనగా చూచుచున్నటుల గలదు.

జవాబుల నొసగినవారలలో అధికసంఖ్యాకులు సామాన్యప్రజలేయని విశ్వవిద్యాలయములలో సంస్కారము. ఆ దినవారు కొరని యొక్క పద్ధతిని నిలువ చెలియవచ్చినది. దేశమున రాజకీయప్రచారము ముఖ్యపదముగా ఆట కష్టమని తెలుసుకొని రద్దుపరపించిన తగినన్ని ప్రత్యుత్తరము లందెను. యువకోశమేర్పడగలదని ఆశేషులు తెలిపినటుల కలదు మరి కొందరు ఉపకారవేతనములు పొందుచున్న ప్రభుత్వోద్యోగులు సహితము, ప్రశ్నావళి కొంత కఠినముగానున్నటుల తెలిపిరి.

ప్రత్యుత్తరములలో చాలావరకు మహారాష్ట్ర ప్రాంతముకే అచ్చట మాతృభాషాద్వారా ప్రచారము ఆ ప్రాంతములకన్న అధికముగా గలదు హైద్రాబాదమునందు త్రైభాషిక మూర్ఖ్యమునకు కొంత నూచించినటుల గలదు.

గౌరవమును పునస్థాపనచేయుటకై మొదట వారిలో ఆంధ్రత్వముపై స్వంతభాషపై, ఆంధ్ర సంస్కృతిపై అభిమానము కలుగునటుల చేయవలసియుండును.









## న. ష. వ. నిజాంస్టేటు రైల్వే

లార్డు బెన్నిసన్ XI కును మొయినుద్దౌలా హైద్రాబాదు XI కును మధ్య జంఖానాగ్రౌండు శికింద్రాబాదులో 27, 28, 29 జనవరి 1938 తేదిలలో జరుగనున్న

# క్రికెట్ పోటీ ఆటకు

గుడారములలో స్థలముతో కలుపుకొని

## ప్రత్యేక తగ్గింపు టిక్కెట్లు

క్రికెట్ గుడారగుడారము లో స్థలమునకగు చార్జిని కలుపుకొని 1, 2, 3 తరగతుల తగ్గింపురిటర్న్ టిక్కెట్లు, 15 మొదలు 28 జనవరి తేదివరకు (రెండురోజులు కలుపుకొని) ఔరంగాబాదు, జాల్నా, నాందేడు, నిజామాబాదు, పర్భిని, మహబూబునగరం, సింగరేనికాలరీసు, కాజీపేట, కామారెడ్డి, షాద్‌నగర్, కర్నూలు టౌన్, తాండూరు, వికారాబాదు, శంకరపల్లి, భోనగిరి, వరంగల్ మరియు మహమ్మదాబాదు- బిదర్‌లనుండి శికింద్రాబాదు, హైద్రాబాదు బి. జి. హైదరాబాదు యం. జి. స్టేషనులకు యివ్వబడును.

క్రికెట్‌గుడారములలో తమ స్వంతఏర్పాట్లు చేసుకొనువారికి, 1, 2, 3 తరగతులలో ఏస్టేషనునుండియైనను తగ్గింపు రిటర్న్ టిక్కెట్లు యీ రైల్వేమీద శికింద్రాబాదు, హైదరాబాదు బి జి. హైదరాబాదు యం.జి. స్టేషనులకు 15 మొదలు 29 జనవరివరకు (రెండురోజులుకలుపుకొని) యివ్వబడును 12 సంవత్సరములలోపు పిల్లకు రైలుచార్జీలో సగముమాత్రమే.

యీ టిక్కెట్లు తిరుగు ప్రయాణమును 31 జనవరి అర్ధరాత్రివరకు పూర్తిచేసుకొనుటకు మాత్రమే ఉపయోగించును.

యితర వివరములకు:—

చీఫ్ కమర్షియల్ మేనేజరు

యన్. యస్. రైల్వే, శికింద్రాబాదు



## ని. ష. వ. నైజాంస్టేటు రైల్వే

# నోటీసు

11 జనవరి 1938 నుండి నెం. 13 అప్ ప్యాసింజర్ నెం. 102 మటిల్ బండ్ల రాకపోకలలో మార్పు.

11 జనవరి 1938 మంగళవారమునుండి యీ క్రింది బండ్ల రాకపోకలలో యీక్రింద చూపినవిధముగ కొద్దిమార్పులు జరుగును.

13 ప్యాసింజరు

| | గం. ని. |
|---|---|
| కాజీపేట | పోక 16-27 |
| ఘనపురం | ,, 16-55 |
| రఘునాథ్‌పల్లి | ,, 17-14 |
| జనగాం | ,, 17-30 |
| ఆలేరు | ,, 17-49 |
| వంగపల్లి | ,, 18-11 |
| భోనగిరి | ,, 18-32 |
| బీబినగర్ | ,, 18-49 |
| ఘట్‌కేసర్ | ,, 19-06 |
| మౌలాలి | ,, 19-28 |
| శికింద్రాబాదు | రాక 19-40 |
| | పోక 20-01 |
| జేమ్సుస్ట్రీటు | ,, 20-07 |
| హుసేన్‌సాగర్ జంక్షన్ | ,, 20-14 |
| హైదరాబాదు బి జి. | రాక 20-35 |

102 మటిల్

| | గం. ని. |
|---|---|
| హైదరాబాదు బి. జి. | పోక 17-08 |
| ఖైరతాబాదు | ,, 17-15 |
| హుసేన్‌సాగర్ జంక్షన్ | ,, 17-22 |
| జేమ్సుస్ట్రీటు | ,, 17-35 |
| శికింద్రాబాదు | రాక 17-44 |
| | పోక 17-49 |
| మౌలాలి | ,, 18-00 |
| ఘట్‌కేసర్ | ,, 18-19 |
| బీబినగర్ | ,, 18 44 |
| భోనగిరి | రాక 19-14 |

1 అప్ ప్యాసింజర్

| | గం. ని. |
|---|---|
| శికింద్రాబాదు | పోక 17-14 |
| జేమ్సుస్ట్రీటు | ,, 17-20 |
| హుసేన్‌సాగర్ జంక్షన్ | ,, 17 26 |
| ఖైరతాబాదు | ,, 17-32 |
| హైదరాబాదు బి. జి. | రాక 17-42 |
| | పోక 17-55 |

(వాడీకి)

# హిందువుల ఆచారము లన్నియు సహేతుకములు

హిందూవివాహ పద్ధతి స్త్రీల ఉత్తమగుణ పోషణకు అనుకూలము.

పాశ్చాత్యుని అభిప్రాయము

"నా దృష్టింటి కొనుభవమువలన, నాకు హిందూస్త్రీలు, అనేకవిషయముల, తమపాశ్చాత్య సోదరీమణులకంటె చాలమేలని తెలిసినది. కావున దుర్మార్గులగు మేయోలు, సౌన్ డర్సులు, వారలను కనికరించవలసిన అవసరము ఎంతమాత్రము లేదు" అని అల్లెన్ మాస్టర్సు గారు "మాడరన్ రివ్యూ" పత్రికలో వ్రాయుచున్నారు.

హిందువుల ఆచారములను మలినపరచుట నిజముగా తగదు, అవి సద్వివేకము పైనను మంచికారణము పైనను ఆధారపడియున్నవి.

"విమర్శించవచ్చును గాని సత్యములు పవిత్రములు" హిందువుల ఆచారములు స్త్రీలకు అపచారము చేయుచున్న వనుట ఏమాత్రము యోచనలేనిమాట. ఏలనన, స్త్రీలయెడ హిందూమతము యొక్క వైఖరి వేలకొలది ఏండ్లనుండి ఆచారముగా వచ్చుచున్నది. దానిని అనుసరించువారు స్వయముగా తెలివిగలవారలును, విజ్ఞానవంతులును అయినవారు గాని మూర్ఖులు తెలివిమాలినవారు కారు.

సెసిల్ చెస్టర్టన్ గారు "స్త్రీలు తప్పుత్రోవ నడచుచున్నారు" అను శీర్షిక క్రింద అత్యద్భుతములైన వ్యాసములను వరుసగా కొన్నింటిని వ్రాయుచున్నారు. అవి వాస్తవిక ప్రపంచములోని విషయములు. అందుకొందరు ఆంగ్లస్త్రీలనుగూర్చి భయంకరములైన కథలున్నవి. అట్టిదురదృష్టములు భారతదేశములో జరుగవు.

మాక్సుముల్లరు గారు హిందువులను "తత్వవేత్తల జాతి" అని చెప్పినప్పుడు ఎక్కువదూరము అసత్యము చెప్పలేదు. నేడుప్రాచ్య విజ్ఞాన పునర్నిర్మాణము చేయుచున్నామని తలచుచుండు పాశ్చాత్యులు అజ్ఞానములోను మౌఢ్యములోను మగ్నులైయున్నపుడు, అనేక యుగములక్రింద హిందువులు పైన ఎంతో చిక్కులుగ కనబడుచున్న సమస్యలను పరిష్కరించి యుండిరి.

హిందువుల వివాహపద్ధతి స్త్రీలయందుగల సహజమైన ఉత్తమగుణములను వికసింపజేయుటకును, పోషించుటకును చాల అనుకూలించునదై యున్నది. ఈపద్ధతిచే మనోహరమైన స్త్రీవిలాసము, అకళంకమైన పాతివ్రత్యము, కార్యదక్షతయుతమైన ఆత్మత్యాగము, దాక్షిణ్యము పెంపొందును. ఈపద్ధతి గొప్ప నైతికగుణములను ఆమెకొసంగును. స్వచ్ఛమైన నిర్దోషిత్వమును నిర్దోషమైన ప్రేమ సుగుణములనొసగును. సామాన్యముగా హిందూస్త్రీ అత్యుత్తమ గుణవంతురాలు, సమ్మతిగలదగుటయే ఆమె యొక్క బలమైయున్నది. మొదటఆమె పురుషునికి ఉత్తమస్నేహితురాలు — అతనికి విరుద్ధురాలుగాదు. ఆమెకు ఆమెనిర్ణయ సరియైనపోషణ నేర్పరచును. అందుకు ప్రతిఫలముగా ఆమె తనలో ఏదేదిఉత్తమమో దానినంతయు ఒసగుటకు సంసిద్ధురాలు.

# ఊటీ వైభవములు

(ఒక ప్రేక్షకుడు.)

"శ్రీబాలికాసమాజము" వారు ౩౧ వ డిసెంబరునాడు రెడ్డిహాస్టల్ యందు ఊటీవైభవము నాటకమును ప్రదర్శించిరి. ఈనాటకమందు రెండుముఖ్యముగా గమనింపవలసిన విషయములున్నవి. ఈ నాటకమునందు పాల్గొని ముఖ్యపాత్రములు ధరించినవారందరు బాలికలే. ఇట్లు మనసంస్థానమున బాలికలు, ముఖ్యముగా కాలేజీల యందును, హైస్కూల్ల యందును, చదువుకొను విద్యావంతులు నాట్యరంగముపైకెక్కిన మన ఆంధ్రనాట్యరంగ మెంతయో అభివృద్ధిచెందకమానదు. రెండవవిషయమేమనగా, యీ సమాజమువారు ఏదో రామాయణము లేక మహాభారతములోని కథలగాక ఒక సాంఘిక నాటకముతో ప్రేక్షకుల నానందింపజేసిరి. ఇట్టిసాంఘిక నాటకములు లేకనే మన నాట్యరంగమే గాక మనసినిమా రంగముకూడ హీనస్థితియందున్నదని చెప్పవలసియున్నది. రంగములమధ్య కాలహరణ వృథా చేయక మధ్యమధ్య మంచినాట్యముల డాన్సులను పెట్టియుండిరి. ఈ డాన్సులు చాల బాగుండెను. ముఖ్యము మిస్ జెట్టీ ఐజాక్స్ గారు పూలతోటలో పూలు గోయుచు చేసిన నాట్యము చాల ఉత్కృష్టమైనదని తప్పక చెప్పవలసియున్నది. వీరికి సమాజమువారు ఒక స్పెషలు ప్రైయిజుకూడ నొసగిరి. ఇట్లే యీకన్య తన నాట్యకౌశల్యమును అభివృద్ధికి తెచ్చుకొనిన, తప్పక మనరాష్ట్రమునకు గొప్పఖ్యాతిం గణించగలుగును.

నటకులు

నటకులలో ముగ్గురుబాగుగ తమపాత్రపోషణజేసిరని చెప్పవలసియున్నది. చంపకవల్లి పాత్రవేసిన ప్రభావతి నాయుడు అందరిలో ఉత్కృష్టముగా అభినయించెను. మొదటినుండి ఆమె మానము, వేషము, అభినయము, మాత్రము బాగుండెను. మంచినటకులుగా పేరు సంపాదించుకొనుటకు కొంచెము గానమందుకూడ ప్రావీణ్యత బొందవలయును. వీరు కొంతవరకు పాత్రయనుసరించిన అభినయము(ఓవర్ యాక్టింగ్) కూడ చేసినదనవచ్చును. రాఘవయ్యపాత్ర రెండవది వకీల్ శ్రీనివాసరావుపాత్ర యీ రెండు పాత్రలనుజేసిన వారు ప్రస్తుతము నిజాముకాలేజిలో చదువుకొను అశ్లేష, మృగశిరలను కన్యలు, వీరు పురుషపాత్రములు ధరించినప్పటికిని పాత్రపోషణ ఉత్కృష్టముగా చేసిరని చెప్పవలసియున్నది. ఇందులో వకీలు శ్రీనివాసరావు గారి పాత్ర వేసిన మృగశిర కన్యకు రెండవబహుమానము, రాఘవయ్యపాత్రవేసిన అశ్లేషకన్యకు మూడవ-బహుమానమునొసగిరి. వీరివేషము ఇంక కొంచెము బాగుండవలసియుండెను. వీరుమిక్కిలి వీరు పురుషపాత్రములధరించి యుండుటచే పురుషకంఠముతోనే మాట్లాడవలయును. అటుగా వీరి వాక్కులుచాలా గాంభీర్యములుగను, స్పష్టముగా నుండవలయును. వీరికికూడ కొన్నిపద్యములుగాని పాటలుగాని నుండిన బాగుండెడివి.

తక్కిన పాత్రధారులుకూడ బాగుగనే పాత్రపోషణజేసిరి. వకీలు శ్రీనివాసరావుగారి భార్యవేషమును ధరించిన అనసూయాదేవి గారు, యోగివేషధారియైన యామినీదేవిగారు డాక్టర్ వేషధారియైన కమలమ్మగారుకూడ తమశక్తి కొలది నాటకమునకు శోభ కలిగించిరని తప్పక చెప్పవలసియున్నది.

వీరందరిని, నాటకరంగమున కెక్కించిన పండితి వీరరాఘవమ్మగారు యెంతయు అభినందనీయులు. వీరికృషినిగుర్తించి శ్రీ రామచంద్ర నాయుడుగారి మాకదృష్టిమాత్రము శుష్కప్రలాపముగాదు. వీరు తమకొమార్తెలను నాట్యరంగమునెక్కించి తల్లితండ్రులందరికి మార్గదర్శకులైనందులకు ఆంధ్రనాట్యరంగము వీరికెంతయో కృతజ్ఞత జూపగలదు. సాధ్యమైనంతవరకు స్త్రీలు స్త్రీపాత్రమును, పురుషులు పురుషపాత్రమును వేయునట్లు చేసిన, వీరికృషి ఇంకను కెంతయో శ్లాఘనీయమగును.



# జ్వరము - హెచ్చరిక.

జ్వరతగ్గి కొంచెము ఆకలిపుట్టగానే రోగులు అమితముగా బలకరమగు ఆహారము లుతిని జీర్ణకోశమున కెక్కువ పని గలిపించెదరు.

జ్వరవిషయములలో బలహీనమైన కోశములుసులభముగా జీర్ణముగు బలవర్ధకాహారము లతోనే కోల్కొ నవలయును.

హిందూదేశమందంతటను డాక్టర్లు హార్లిక్సును రోగులకు నియమించెదరు. హార్లిక్సు 100% బలవర్ధకాహారము. త్వరలో అన్ని అవయవములకు బలము కలిగించి, నీరసస్థితిని తొలగించి ఉత్సాహము గలిగించును. ఎల్లప్పుడు హార్లిక్సును దగ్గిర ఉంచుకొనుడు.

హార్లిక్సును ఈదినమే కొనండి.
అంతటా దొరుకుతుంది.

The only Leading National Bi-weekly of the Andhra Provinces

# గోలకొండపత్రిక

# Golkonda Patrika

PUBLISHED ON EVERY MONDAY AND THURSDAY

GOLKONDA The only out-standing effective medium for the ventilation of views and grievances of 70,00,000 Andhras of the Premier State

HYDERABAD - DECCAN

Volume 12 — Thursday 13 th January 1938 — Number 70

## హైదరాబాదు రైల్వేబస్సు సర్వీసులో అవసరములగు మార్పులు

[illegible]

## బీహారులో మద్య నిషేధము

[illegible]

## యూరోపులుఅధీనము

[illegible]

## ప్రతికూల జపాను ప్రభుత్వము

[illegible]

## ఫెడరేషన్ భూస్థాపితము

నారిమన్ గారి అభిప్రాయములు

[illegible]

## ౨౦౦ బీదలకు అన్న దానము

(గోలకొండ విలేఖరి)

[illegible]

## అండమాను ఖైదీ నిరశనదీక్ష

[illegible]

## స్వీకారము

[illegible]

## పటేలు పట్వారీలు ఖుష్నూదీ బడయుటకు, గ్రామములను అవ్వల్ దర్జాలో చేర్చుటకు

పర్గీ తహసీల్దారుగారి హితవు

# సర్కారి రకం వెంటనే దాఖల్ చేసేవారు బీద రైతులు, దాఖల్ చేయనివారు వతన్‌దారులు, మోతెబర్ పట్టేదార్లు

## తారీకు మొకర్రరా పైన రకం బేబాకు యిర్సాలు కాకుంటే పటేలు పట్వారీలు మోత్తల్

(గోలకొండ విలేఖరి)

మహబూబు నగరం జనవరి ౧౧

ఈజిల్లాలోని పర్గి తాలూకా గ్రామోద్యోగులకు తహసీలు కార్యాలయమునుండి [illegible]

[illegible]

హుకుము ముబరిదా దస్తకత్ తహసీలుదారు సా॥ (సం) [illegible]

## దేశాభ్యుదయమునకు లాభదాయకము

మంత్రుల పరిచయము

[illegible]

## "కర్షకరాజ్యము" నిషేధము కాజాలదు

[illegible]

## ఫెడరేషన్ ప్రజాభిప్రాయ వ్యతిరిక్తము

బొంబాయి ప్రధాని ప్రకటన

[illegible]

సమస్యయందు మాత్రము అందరము ఒకటే." అని ప్రధానమంత్రి తీర్మానమును బలపరచుచు ఎం ఏ హాసిమ్ గారు ప్రకటించిరి

ఈ తీర్మానమునుగూర్చి ఇంకను చర్చ జరుగుచున్నది.

## జాగీర్లజప్తులు

[illegible]

## ప్రభుత్వప్రకటన

[illegible]

ఇంకను అర్హులగు కొల్లపట్టీలను పంపించగలరని ఆశించబడుచున్నది.